# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

సోమవారం, హైదరాబాద్ 27.01.2024 | 24 క్యారెట్లు 88,447.00 | కిలో వెండి 99,678.00 | 31 ℃ | సంపుటి:3 | సంచిక:96

www.vishalabharati.com




## అట్టహాసంగా రిపబ్లిక్ డే పరేడ్

- ఆకట్టుకున్న త్రివిధ దళాల విన్యాసాలు
- సైనిక పాటవం చాటిన అత్యాధునిక క్షిపణులు, యుద్ధ విమానాలు
- ముఖ్య అతిథిగా ఇండోనేషియా అధ్యక్షుడు సుబియాంటో
- రాష్ట్రపతి ముర్ముతో కలిసి బగ్గీలో ప్రాంగణానికి రాక
- రంగుల తలపాగాతో ఆకట్టుకున్న ప్రధాని మోదీ
- జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి


విశాలభారతి, నేషనల్ బ్యూరో: భారత సైనిక శక్తిని, ఆయుధ పాటవాన్ని, సాంస్కృతి వైభవాన్ని ప్రదర్శిస్తూ 76వ గణతంత్ర వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. అత్యాధునిక క్షిపణులు, యుద్ధ విమానాల ప్రదర్శన, జవాన్ల కవాతు దేశమంతా గర్వంతో ఉప్పొంగేలా సాగాయి. 'సశక్త్ ఔర్ సురక్షిత్' పేరిట తొలిసారి ప్రదర్శించిన త్రివిధ దళాల ఉమ్మడి శకటం ఆకట్టుకుంది. ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో ఆదివారం జరిగిన ఉత్సవాల్లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు, త్రివిధ దళాధిపతులు, ప్రముఖుల పాల్గొన్నారు. ఇండొనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో కలిసి రాష్ట్రపతి సంప్రదాయ బగ్గీలో కర్తవ్యపథ్‌కు చేరుకున్నారు. త్రివిధ దళాల సైనికులు ఆమెకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం రాష్ట్రపతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పరేడ్ ప్రారంభమైంది. మొదట లెఫ్టినెంట్ అహన్‌కుమార్ నేతృత్వంలో 61 కావల్రీ సైనిక

..మిగతా 2 లో

# ప్రతిపక్ష నేతకు ప్రజలు అక్కర్లేదా..?

## ఏడాదిలో ఎప్పుడైనా అసెంబ్లీకొచ్చారా?

- పదేళ్లలో రేషన్ కార్డులు ఇవ్వాలనే సోయి కేసీఆర్, కేటీఆర్‌కు రాలేదు
- పదవి లేకుండా సేవలో నా సోదరుడు
- మేం ఇంటల్లిపాదీ పదవులు తీసుకోలే
- అర్ధరాత్రి నుంచే రైతు ఖాతాల్లో నగదు
- రాష్ట్రంలోని 70 లక్షల మంది రైతులకు రైతు భరోసా
- రైతుకు కాంగ్రెస్‌కు మధ్య బలమైన అనుబంధముంది
- మార్చి 31 లోగా 4 పథకాల అమలు:సీఎం రేవంత్‌రెడ్డి
- నారాయణపేట జిల్లా చంద్రవంచలో సంక్షేమ పథకాల ప్రారంభం





*'రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన వారందరికీ మార్చి 31లోగా నాలుగు పథకాలను అందజేస్తాం. అప్పటివరకు కార్యక్రమాలు కొనసాగుతాయి. రాష్ట్రంలోని 70 లక్షల మంది రైతులకు రైతు భరోసా కింద ఎకరాకు రూ.6 వేల చొప్పున జనవరి 26 అర్ధరాత్రి నుంచే టకీటకీమని రైతుల ఖాతాల్లో పడతాయి..' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు.*

విశాలభారతి, స్టేట్ బ్యూరో: 'భూమికి విత్తనానికి మధ్య ఎలాంటి బంధముందో, రైతుకు కాంగ్రెస్‌కు మధ్య అలాంటి బలమైన అనుబంధముంది. 2004లో వైఎస్ రాజశేఖరరెడ్డి ఎల్బీ స్టేడియం వేదికగా రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్ ప్రకటించారు. రూ.1,200 కోట్ల విద్యుత్ బకాయిలను ఒక్క కలం పోటుతో రద్దుచేశారు. నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్.. సోనియా గాంధీ నేతృత్వంలో రూ.72 వేల కోట్ల రుణమాఫీ చేసి చూపారు. ఇదే వారసత్వాన్ని కొనసాగిస్తూ గత ఆగస్టు 15 నుంచి 25.50 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశాం..'అని సీఎం పేర్కొన్నారు. ఆదివారం నారాయణపేట జిల్లా కోస్గి మండలం చంద్రవంచ గ్రామంలో రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్‌కార్డుల పథకాలను ఆయన ప్రారంభించారు. లబ్ధిదారులకు

..మిగతా 2 లో

## రాష్ట్రాల వర్సిటీలపై కేంద్రం పెత్తనమా!

- యూజీసీ ప్రతిపాదనలు రాజ్యాంగస్ఫూర్తికి విరుద్ధం
- డాక్టర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ సభలో సీఎం రేవంత్ రెడ్డి

..మిగతా 2 లో

## అంబేడ్కర్ రాజ్యాంగాన్ని అమలు చేసిన ఘనత మోడీదే

- పుస్తకాన్ని పట్టుకుని రాహుల్ రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారు
- గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తోంది
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



..మిగతా 3 లో




## బండి వ్యాఖ్యలు దారుణం..

- కేంద్రం నుంచి ఒక్క ఇల్లు ఇవ్వబోమని అహంకారపు మాటలు
- కేంద్రమంత్రి హోదాలో మాట్లాడే తీరు అదేనా?
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం

..మిగతా 2 లో

## సెంచరీ కొట్టనున్న ఇస్రో

- 100వ ప్రయోగానికి సర్వం సిద్ధం
- 99 ప్రయోగాల్లో 89 ప్రయోగాలు విజయవంతం
- వందో ప్రయోగంగా జీఎస్ఎల్‌వీ ఎఫ్15 రాకెట్



విశాలభారతి, స్టేట్ బ్యూరో: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ఆరు దశాబ్దాలుగా ఆకాశమే హద్దుగా దూసుకుపోతోంది. ఎంతోమంది మహామహుల కృషి ఫలితంగా నేడు 99 ప్రయోగాలను పూర్తిచేసి వందో ప్రయోగాన్ని

..మిగతా 2 లో



## వరంగల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- లారీలో నుంచి ఆటోపై పడ్డ ఇనుప స్తంభాలు
- ఏడుగురు స్పాట్ డెడ్.. సహాయక చర్యలు చేపట్టిన పోలీసులు
- డ్రైవర్ మద్యం మత్తు వల్లే ప్రమాదం

..మిగతా 2 లో



..మిగతా 3 లో

## పేదలకు పథకాలు ఇవ్వాలన్నదే మా తపన

- కోట్లు ఖర్చు పెట్టి.. కూలిపోయే కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించిన కేసీఆర్
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



## ఎమ్మెల్యే పల్లాపై కోడిగుడ్లతో దాడి

- జనగామలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తల వాగ్వాదం
- మంత్రి పొంగులేటి సభలో రచ్చ
- లాఠీచార్జ్ చేసి చెదరగొట్టిన పోలీసులు

విశాలభారతి, స్టేట్ బ్యూరో: జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిపై కోడిగుడ్ల దాడి జరిగింది. ఎర్రగుంట తండాలో మంత్రుల కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు పల్లా రాజేశ్వర్ రెడ్డి అనుచరులు ప్రయత్నించారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే పల్లాపై

..మిగతా 2 లో

# మున్సిపోల్స్ ఇప్పట్లో లేనట్టే!

- ముగిసిన మున్సిపల్ పాలక మండళ్ల కాలపరిమితి
- ఎన్నికల పనులు ప్రారంభించని రాష్ట్ర ఎన్నికల సంఘం
- ఎటూతేలని 42% బీసీ రిజర్వేషన్ల అంశం
- ఇక అధికారుల పాలన
- 120 మున్సిపాలిటీలు, 9 కార్పొరేషన్లకు ముగిసిన గడువు
- ప్రత్యేక అధికారులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు





విశాలభారతి, స్టేట్ బ్యూరో: రాష్ట్రంలో మున్సిపాలిటీ ఎన్నికలను ఇప్పట్లే నిర్వహించే అవకాశాలు కనిపించడం లేదు. ఈ నెల 26తో రాష్ట్రంలో 128 మున్సిపాలిటీల్లో పాలకమండళ్ల గడువు ముగిసింది. ఆ వెంటనే ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమవుతుంది. అయితే, గ్రామ పంచాయతీల పాలకమండళ్ల కాలపరిమితి గత ఏడాది ఫిబ్రవరిలోనే ముగిసినా ఇప్పటివరకూ వాటికి ఎన్నికలు

..మిగతా 2 లో

## సర్పంచ్ ఎన్నికలు డౌటే

- ఏప్రిల్ లేదా మేలో నిర్వహణ
- బీసీ రిజర్వేషన్ల పెంపుపై సందిగ్ధత
- గ్రామసభలతో ఊళ్లలో పరిస్థితులు తారుమారు
- మార్చి 31 వరకూ 4 పథకాల అమలు
- ఆ తర్వాతే ఎన్నికలకు వెళ్లే యోచన

2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సోమవారం, 27.01.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
2
vishalabharathi Telugu Daily

## పేరూరు ప్రభుత్వ వైద్య అధికారి రహిల్ కు ఉత్తమ అవార్డు

వాజేడు, విశాలభారతి: మండల పరిధి పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య అధికారిగా పనిచేస్తూ పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి గ్రామాల్లో ప్రజలకు నిరంతరం సేవలు అందించిన డాక్టర్ రహిల్ కు 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ డాక్టర్ గా మంత్రి వర్యులు సీతక్క చేతులు మీదగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మరియు ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, తదితరులు అభినందనలు తెలియజేశారు.





# అట్టహాసంగా రిపబ్లిక్ డే పరేడ్

తరువాయి భాగం

బృందం ముందుకు సాగింది. జాట్ రెజిమెంట్, గర్వాల్ రైఫిల్స్, మహర్ రెజిమెంట్, జమ్మూకశ్మీర్ రైఫిల్స్ రెజిమెంట్ వంటి దళాల కవాతు ఆకట్టుకుంది. దేశాభివృద్ధిని, ప్రజల సంక్షేమం, సాధికారతను కళ్లకు కడుతూ పలు రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వ శాఖలు ప్రదర్శించిన శకటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. 'స్వర్ణిమ్ భారత్: విరాసత్ ఔర్ వికాస్' థీమ్‌తో 31 శకటాలను ప్రదర్శించారు. వైమానిక దళానికి చెందిన 40 యుద్ధ విమానాలు, హెలికాప్టర్ల విన్యాసాలు ఆహూతులను అలరించాయి.

**10 వేల మంది ప్రత్యేక అతిథులు**

రిపబ్లిక్ డే పరేడ్‌కు ప్రముఖులు సహా 10 వేల మంది ప్రత్యేక అతిథులు హాజరయ్యారు. వీరిలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, విపత్తు సహాయక చర్యల సిబ్బంది, ఆశా వర్కర్లు, పారా ఒలింపిక్ అథ్లెట్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, కృషి సఖీలు, ఉద్యోగ్ సఖీలు తదితరులు ఉన్నారు. పలు ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు, రోడ్డు నిర్మాణ కార్మికులు, పేటెంట్ హోల్డర్లు, స్టార్టప్ కంపెనీల ప్రతినిధులను ఈసారి ప్రత్యేకంగా ఆహ్వానించారు. వీరంతా జాతీయ యుద్ధ స్మారకం, పీఎం సంగ్రహాలయ్ తదితర కట్టడాలను సైతం సందర్శించారు.

**ఆకట్టుకున్న మోదీ తలపాగా**

గణతంత్ర వేడుకల్లో ప్రధాని మోదీ ఎరుపు, పసుపు రంగు గీతలతో కూడిన తలపాగా 'సఫా'ను ధరించారు. దాంతోపాటు తెల్ల రంగు కుర్తా-పైజామా, దానిపై ఊదారంగు బంద్‌గలా జాకెట్ ధరించారు. మోదీ ప్రతిఏటా స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర వేడుకల్లో రంగురంగుల తలపాగాలు ధరించడం ఆనవాయితీగా వస్తోంది. గత ఏడాది గణతంత్ర ఉత్సవాల్లో ఆయన బహుళ రంగులతో కూడిన బాంధానీ ప్రింట్ సఫా ధరించారు.

# బండి వ్యాఖ్యలు దారుణం..

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

బాధ్యతాయుతమైన కేంద్రమంత్రి పదవిలో ఉండి రాష్ట్రానికి ఒక్క ఇల్లు కూడా ఇవ్వబోమని చెబుతూ రాజ్యాంగంలోని ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా బండి సంజయ్ వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. తెలంగాణ జాగృతి విద్యార్థి ఫెడరేషన్ (టీజేఎస్ఎఫ్) ఆధ్వర్యంలో అబిడ్స్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్‌లో ఆదివారం 'గణతంత్ర భారత్‌జాగృత భారత్' పేరిట భారత రాజ్యాంగంపై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కవిత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. బండి సంజయ్ వ్యాఖ్యలు రాష్ట్రాల హక్కులను హరించేలా ఉన్నాయని మండిపడ్డారు. కిందిస్థాయిలో పథకాలు అమలు చేయాల్సింది రాష్ట్ర ప్రభుత్వాలనే విషయం ఆయనకు తెలియదా? అని ప్రశ్నించారు. కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా రాష్ట్రాల హక్కులను హరించే అధికారం వారికి లేదని స్పష్టం చేశారు. బండి సంజయ్ మాటలను విద్యార్థి నేతలు, మేధావులు ఎండగట్టాలని పిలుపునిచ్చారు.

**హామీలు అమలయ్యేదాకా ప్రభుత్వాలపై పోరాటం**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేసేదాకా తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుందని కవిత తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేసేదాకా ప్రభుత్వాలను నిలదీస్తామని తెగేసి చెప్పారు. విద్యార్థుల హక్కులను సాధించేందుకు భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టబోతున్నామని ప్రకటించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ పరిరక్షణ, హక్కులను కాపాడటం, పరిపాలనలో పారదర్శకత పాటించడం, రాజ్యాంగం నిర్దేశించిన ఆదేశిక సూత్రాలు సమర్థంగా అమలు చేయడం వంటి 19 తీర్మానాలను సెమినార్‌లో ఆమోదించారు. తీర్మానాలతో పాటు ఎమ్మెల్సీ కవిత రాసిన లేఖను తర్వలో విద్యార్థులు గవర్నర్‌కు అందించనున్నట్టు తెలిపారు.

# ఎమ్మెల్యే పల్లాపై కోడిగుడ్లతో దాడి

తరువాయి భాగం

కోడిగుడ్లతో దాడి చేశారు. వెంటనే ఎమ్మెల్యేను పోలీసులు వాహనంలో తీసుకెళ్లారు. ఆదివారం నాడు జనగామ జిల్లాలో ఎర్రగుంట తండాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన ఉంది. సంక్షేమ పథకాల పంపిణీ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి రావడంతో అక్కడ కొంచెం టెన్షన్ వాతావరణ నెలకొంది. కార్యక్రమానికి రాకుండా ముందస్తుగా అరెస్ట్ చేసిన బీఆర్ఎస్ కార్యకర్తలు వెంటనే రిలీజ్ చేయాలని పోలీస్ అధికారులను ఎమ్మెల్యే కోరారు. ఈ క్రమంలోనే అక్కడ జై కాంగ్రెస్, పల్లా గో బ్యాక్ అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున్న నినాదాలు చేయడంతో.. వారికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ కార్యకర్తలు కూడా జై పల్లా అంటూ నినాదాలు చేశారు. దీంతో బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తల మధ్య మాటల యుద్ధం షురూ అయ్యింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ నేతలపై కోడిగడ్లతో దాడులు చేశారు. పరస్పరం కుర్చీలతో దాడులు చేసుకున్నారు. ఈ క్రమంలోనే అక్కడున్న పోలీసులు ఇరు వర్గాలను దూరం చేసి సముదాయించే ప్రయత్నం చేశారు. అయినప్పటి పరిస్థితిలో మార్పు రాకపోయేసరికి పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు.

# మున్సిపోల్స్ ఇప్పట్లో లేనట్టే!

తరువాయి భాగం

నిర్వహించలేదు. దీంతో గ్రామాల్లో అభివృద్ధి నిలిచిపోయింది. మరోవైపు, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ హామీ మేరకు 42% బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి. డెడికేషన్ కమిషన్ నివేదిక వచ్చిన తర్వాతే 42% బీసీ రిజర్వేషన్ల విధానంపై స్పష్టత వస్తుంది. డెడికేషన్ కమిటీ నివేదిక సానుకూలంగా వచ్చినప్పటికీ, మొత్తం రిజర్వేషన్లు గరిష్ఠంగా 50 శాతానికి మించకూడదన్న నిబంధన కూడా ఉన్నదని రాజ్యాంగ నిపుణులు గుర్తుచేస్తున్నారు. దానిని అధిగమించాలంటే పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ చేయాల్సి ఉంటుందని సూచిస్తున్నారు. ఈ తతంగం మొత్తం పూర్తి చేసుకుని, ఎన్నికలు నిర్వహించాలనుకుంటే మాత్రం ఇప్పట్లో సాధ్యం కాదన్న అభిప్రాయాలూ వ్యక్తమవుతున్నాయి. లేదంటే పాత విధానంలోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే, బీసీ వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమయ్యే పరిస్థితి ఉన్నదని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో పంచాయతీ ఎన్నికలపై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే అంశంపై స్పష్టత రావాల్సి ఉన్నది.

**మున్సిపాలిటీల్లో ప్రత్యేక పాలన..**

రాష్ట్రంలోని 120 మున్సిపాలిటీలు, 9 కార్పొరేషన్లు ఇక 'ప్రత్యేక' పాలనలోకి వెళ్లాయి. వీటి పదవీకాలం ఆదివారం ముగియడంతో అర్ధరాత్రి నుంచి ప్రత్యేక అధికారుల పాలన మొదలైంది. రాష్ట్రంలో 2020 జనవరి 22న మున్సిపల్ ఎన్నికలు జరగ్గా అదేనెల 27వ తేదీన పాలకమండళ్లు కొలువుతీరాయి. దీంతో ఆదివారం ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ పురపాలక పట్టణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 28తో కరీంనగర్ కార్పొరేషన్ పాలకవర్గం గడువు ముగియనుంది. దీనికి కూడా ప్రత్యేక అధికారిని నియమిస్తూ ఆయన ఉత్తర్వులిచ్చారు. పంచాయతీలు, జిల్లాపరిషత్‌ల పదవీకాలం ఇప్పటికే పూర్తయిన సంగతి తెలిసిందే. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) 2021 ఫిబ్రవరిలో పాలకవర్గం కొలువుతీరింది. జీహెచ్ఎంసీతో పాటు ఖమ్మం, వరంగల్ కార్పొరేషన్లు, ఇంకొన్ని మున్సిపాలిటీలకు కూడా పదవీకాలం మరో ఏడాదిపైనే ఉంది. బాహ్యవలయ రహదారి వరకూ హైదరాబాద్ నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని పట్టుదలతో ఉన్న సర్కారు.. శివార్లలో ఉన్న 20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే వీటి పరిధిలోని 51 పంచాయతీలను ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో విలీనం చేసింది. జీహెచ్ఎంసీలో విలీనం చేయబోయే సంస్థలను పక్కన పెట్టి.. పదవీకాలం పూర్తయిన వాటికి ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది.

# ప్రతిపక్ష నేతకు ప్రజలు అక్కర్లేదా..?

తరువాయి భాగం

మంజూరు పత్రాలు, చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు.

**మా కొడంగల్ బిడ్డలు డాక్టర్లు, ఇంజనీర్లు కావద్దా?**

'కాంగ్రెస్ పాలనలో 2004-2014 వరకు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించాం. ఇందిరమ్మ ఇళ్లు అంటేనే వైఎస్సార్ గుర్తొస్తారు. రాష్ట్రవ్యాప్తంగా కొడంగల్ నియోజకవర్గంలోనే అత్యధికంగా 36 వేల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తే కేసీఆర్‌కు కడుపుమండి సీబీ సీఐడీ విచారణ చేయించారు. కేసీఆర్ చెప్పిన డబుల్ బెడ్రూం ఇళ్లు ఏ ఊరిలోనైనా వచ్చాయా? పదేళ్ల కేసీఆర్ పాలనలో ఊరికో కోడి, ఇంటికో ఈక కూడా ఇవ్వలేదు. మేం రానున్న నాలుగేళ్లలో ఒక్క కొడంగల్ నియోజకవర్గంలోనే 15 నుంచి 20 వేల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తాం. కొడంగల్‌లో పరిశ్రమలు పెడతామంటే కేసీఆర్ మనుషులు అడ్డుపడుతున్నారు. అధికారులపై దాడులు చేయించి చంపాలని చూస్తారా? మా కొడంగల్ బిడ్డలు ఎప్పటికీ బస్టాండుల్లో లుంగీలు కట్టుకుని ఖాళీగా ఉండాలా? డాక్టర్లు, ఇంజనీర్లు కావద్దా?..' అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు.

**ప్రజాపాలనలో ఎవరైనా ప్రజల వద్దకే వస్తారు**

'ప్రతి ఆరునెలలకు ఒకసారి గ్రామాలకు అధికారులు రావడం ఎప్పుడైనా చూశారా? కలెక్టర్, ఆర్డీఓ, ఎమ్మార్వో ఎప్పుడైనా గ్రామాలకు వచ్చారా? కానీ మా హయాంలో ఇప్పటి వరకు మూడుసార్లు అధికారులు ప్రజల దగ్గరకు వచ్చారు. గతంలో ఫాంహౌస్, గడీలకే పరిమితమైన పాలనను మేం ప్రజల మధ్యకు తెచ్చాం. ప్రజాపాలనలో ఎమ్మెల్యే, మంత్రి, ముఖ్యమంత్రి అయినా సరే..ప్రజల వద్దకే వస్తారు..'అని రేవంత్ పేర్కొన్నారు.

**ప్రతిపక్ష నేతగా బాధ్యత లేకపోతే పదవి ఎందుకు?**

'గత 13 నెలల్లో ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్ ఒక్కసారైనా శాసనసభకు వచ్చాడా? సర్పంచ్ కొన్నిరోజులు లేకపోతేనే ఊరు విడవమని అంటరు. అలాంటిది ఆయన్ను ఏమనాలి? ప్రతిపక్ష నాయకుడిగా బాధ్యత లేదా? అలాంటప్పుడు ఆ పదవి ఎందుకు? అధికారం ఉంటే కొల్లగొడతారు కానీ ప్రతిపక్ష బాధ్యత వద్దు. కేసీఆర్ మేధావినని, 80 వేల పుస్తకాలు చదివానని చెప్తడు. కొడుకేమో అమెరికాలో చదువుకున్నా అంటడు. కానీ ప్రజలకు రేషన్‌కార్డులివ్వాలన్న జ్ఞానం లేదు. పదేళ్లలో ఒక్కరికీ రేషన్‌కార్డు ఇవ్వలేదు. ప్రాజెక్టులు పూర్తిచేయలేదు..'అని సీఎం విమర్శించారు. తన సోదరుడికి ఏపదవి ఉందంటూ కేటీఆర్ ప్రశ్నిస్తున్నారని, కానీ.. తాము వారిలాగా ఇంటిల్లిపాదీ పదవులు తీసుకోలేదని ఎద్దేవా చేశారు. తన సోదరుడు పదవులు లేకుండా ప్రజాసేవ చేస్తుంటే కళ్లలో నిప్పులు ఎందుకు పోసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను రాష్ట్రంలో తిరుగుతున్నప్పుడు నియోజకవర్గంలో తన సోదరుడు తి రుపతిరెడ్డి అందుబాటులో ఉంటున్నారని తెలిపారు.





# రాష్ట్రాల వర్సిటీలపై కేంద్రం పెత్తనమా!

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

రాష్ట్రాల పరిధిలో ఉండే విశ్వవిద్యాలయాలపై పెత్తనం చెలాయించాలని కేంద్రం చేస్తున్న ప్రయత్నాలను చూస్తు ఊరుకోబోమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులతో మాట్లాడాలని భావిస్తున్నట్టు చెప్పారు. 32 ఏళ్ల తర్వాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన మొదటి ముఖ్యమంత్రిగా రేవంత్ ఘనత అందుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, యూజీసీ ముసుగులో వర్సిటీలను తమ ఆధీనంలోకి తీసుకోవాలని కేంద్రం చేస్తున్న ప్రయత్నాలను వివరిస్తూ తీవ్ర నిరసనను వ్యక్తం చేశారు. రాష్ట్రాల వర్సిటీలపై ఆధిపత్యం చెలాయించాలని చూడటం సాంస్కృతిక దాడిగా అభివర్ణించారు. ఈ విషయంలో మేధావులందరూ ఆలోచనలు చేయాలని పిలుపునిచ్చారు. "కేంద్రం, రాష్ట్రాల అధికారాల విషయంలో రాజ్యాంగంలో స్పష్టంగా ఉన్నప్పటికీ దాని స్ఫూర్తికి విరుద్ధంగా చేసే ప్రయత్నాలపై సమష్టిగా కొట్లాడుతామని ప్రధానమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కుట్రను మాపై దాడిగానే భావిస్తాం. ఆ ప్రతిపాదనను తక్షణం ఉపసంహరించుకోవాలి. ఒక్కొక్కటిగా ఇలా చేస్తూపోతే చివరకు స్థానిక సంస్థలు, మున్సిపాలిటీలు, జిల్లా పరిషత్ లు కేవలం పన్నులు వసూలు చేసుకునే సంస్థలుగా మిగిలిపోతాయి. కొన్నేళ్లుగా విశ్వవిద్యాలయాలు నిర్లక్ష్యానికి గురయ్యాయి. ముఖ్యమంత్రిగా బాధ్యత తీసుకున్న మరుక్షణం మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసుకోవడానికి ఎంత ప్రాధాన్యత ఇచ్చానో విశ్వవిద్యాలయాల వీసీల నియామకానికి కూడా అంతే ప్రాధాన్యత ఇచ్చాను.

వర్సిటీ వీసీల నియామకంలో సామాజిక న్యాయం అనే కోణానికి కూడా ప్రాధాన్యతనిచ్చాం. వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఉస్మానియా యూనివర్సిటీకి దాని చరిత్రలో ఏ రోజూ ఒక దళిత సామాజిక వర్గం నుంచి వచ్చిన వ్యక్తి వైస్ ఛాన్సలర్ గా నియమించబడలేదు. ఆ సామాజిక వర్గం నుంచి విద్యావేత్తను వీసీగా నియమించాం. విశ్వవిద్యాలయాల పునర్నిర్మాణం జరగాలి. మన కళ్ళముందే వాటి ప్రతిష్ఠ దిగజారుతుండడం చూస్తూ ఊరుకుంటే మనం ఈ సమాజానికి అన్యాయం చేసిన వాళ్ళమవుతాం. ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ విషయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వివరాలు తెప్పించుకుని సానుకూల నిర్ణయం తీసుకుంటారు. అనుభవం కలిగిన అధ్యాపకుల సేవలను వినియోగించుకోవాలన్న ఆలోచన చేస్తున్నాం. వర్సిటీల్లో ప్రొఫెసర్ల పదవీ విరమణ వయస్సును 65 ఏళ్లకు పెంచాలన్న ఆలోచన ఉంది" అని రేవంత్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ వి. బాలకిష్టారెడ్డి, వర్సిటీ వీసీ ఘంటా చక్రపాణి, ప్రొఫెసర్లు, మేధావులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సెంచరీ కొట్టనున్న ఇస్రో

తరువాయి భాగం

నిర్వహించేందుకు సిద్ధమైంది. నాటి ఆర్యభట్ట నుంచి చంద్రుడిపై రోవర్‌తో పరిశోధనలు, డాకింగ్ టెక్నాలజీ అందుబాటులోకి తెచ్చుకున్న స్పేడెక్స్ ఉపగ్రహ ప్రయోగాలతో భారత అంతరిక్ష యాత్ర అప్రతిహతంగా సాగుతోంది.

ఈ నేపథ్యంలో.. శ్రీహరికోట రాకెట్ కేంద్రం ఈనెల 29న ప్రయోగించబోయే జీఎస్ఎల్వీ ఎఫ్15 ప్రయోగంతో సెంచరీ పూర్తిచేయడానికి ఉవ్విళ్లూరుతోంది. ఈ ప్రయోగంతో ఇస్రో సొంతంగా 100 ప్రయోగాలను పూర్తిచేసిన జాబితాలో చేరనుంది. ఎస్ఎల్వీ రాకెట్‌లు 4, ఏఎస్ఎల్వీలు 4, పీఎస్ఎల్వీలు 62, జీఎస్ఎల్వీలు 16, ఎల్వీఎం3-7, ఎస్ఎస్ఎల్వీలు 3, స్క్రామ్‌జెట్ 1, ఆర్ఎల్వీ టీడీ 1, క్రూ ఎస్కేప్ సిస్టం 1 మొత్తం కలిపి 99 ప్రయోగాలు చేశారు. ఈ రాకెట్ల ద్వారా 129 స్వదేశీ ఉపగ్రహాలు, 18 స్టూడెంట్ ఉపగ్రహాలు, 9 రీఎంట్రీ మిషన్లు, 433 విదేశీ ఉపగ్రహాలు, రెండు ప్రైవేట్ ఉపగ్రహాలు, ఒక గగన్‌యాన్ టెస్ట్ వెహికల్-డీ1 పేర్లతో 592 ఉపగ్రహాలను ప్రయోగించి చరిత్ర సృష్టించారు. ఇక ఈ 99 ప్రయోగాల్లో 89 విజయవంతమయ్యాయి.

కొత్త సంవత్సరం మొట్ట మొదటి కీలక రాకెట్ మిషన్ ప్రయోగానికి సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే ఎన్నో రికార్డులు క్రియేట్ చేసిన ఇస్రో.. తాజాగా మరో రికార్డుకు అడుగు దూరంలో ఉంది. కేవలం కొద్ది గంటలు మాత్రమే మిగిలి ఉంది. ఈనెల 29 ఉదయం 6:23 గంటలకు 6:23 గంటలకు జీఎస్ఎల్వీఎఫ్15 రాకెట్‌ను ప్రయోగించేందుకు సిద్ధమైంది. రాకెట్ ద్వారా దేశ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ లో భాగంగా ఎన్‌వీఎస్02 ఉపగ్రహాన్ని రోదసీలోకి పంపిస్తుంది.

ఈ ప్రయోగం ద్వారా నావిక్ వ్యవస్థకు సంబంధించిన ఈ ఉపగ్రహం దేశంలోని విమానయాన, నౌకాయాన మార్గాలకు, సైనిక అవసరాలకు కీలకమైన సమాచారాన్ని అందిస్తుంది.ఈ ప్రయోగం ఇస్రోకి 100వ రాకెట్ ప్రయోగంగా గుర్తింపు పొందడంతో, షార్‌లో వివిధ కార్యక్రమాలకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. అయితే జీఎస్ఎల్వీ రాకెట్ ప్రయోగ పరంపరలో ఈ ప్రయోగం 17వది కాగా.. GSLV F15 రాకెట్ ప్రయోగం ఇస్రోకు ఈ ప్రయోగంతో 100వ ప్రయోగం కానుంది. దీంతో ఇస్రో మరో మైలురాయిని దాటనుంది.

ఈ ప్రాజెక్టులో ముగ్గురు వ్యోమగాములను 400 కి.మీ దూరంలోని కక్ష్యలోకి ప్రవేశపెడతారు. మూడు రోజుల పరిశోధనల అనంతరం సురక్షితంగా భూమి మీదకు తీసుకొస్తారు. అయితే, ఈ ప్రయోగాలన్నింటికీ స్పేడెక్స్ మిషన్ ఒక కీలక సాంకేతికతను అందించింది.

# వరంగల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- **లారీలో నుంచి ఆటోపై పడ్డ ఇనుప స్తంభాలు**
- **ఏడుగురు స్పాట్ డెడ్**
- **సహాయక చర్యలు చేపట్టిన పోలీసులు**
- **డ్రైవర్ మద్యం మత్తు వల్లే ప్రమాదం**

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

వరంగల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఇనుప స్తంభాలతో వెళ్తున్న లారీ అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో ఆ సమయంలో పక్కనే వెళ్తున్న వాహనాలపై ఇనుప స్తంభాలు పడ్డాయి. ఈ ప్రమాదంలో ఏడుగురు దుర్మరణం చెందారు. మామునూర్ ప్రధాన రహదారిపై భారత్ పెట్రోల్ పంప్ సమీపంలో ఇనుప స్తంభాల లోడుతో వెళ్తున్న లారీ అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో లారీలోని ఇనుప స్తంభాలు.. ఆ పక్కనే ఉన్న రెండు ఆటోలు, ఒక కారుపై పడ్డాయి. ఈ ప్రమాదంలో ఏడుగురు మృతి చెందగా, మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. స్థానికుల సహాయంతో సహాయక చర్యలు చేపట్టారు. ఇనుప స్తంభాలు తొలగించి గాయపడినవారిని ఆస్పత్రికి తరలించారు. లారీ డ్రైవర్ మద్యం మత్తులో ఉండి, వాహనాన్ని నడపడమే ప్రమాదానికి కారణంగా పోలీసులు అనుమానిస్తున్నారు.

**సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి..**

వరంగల్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన సంతాపాన్ని తెలియజేశారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, వరంగల్ పోలీసు కమిషనర్, సీనియర్ పోలీసు అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సోమవారం,
27.01.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## అంబేడ్కర్ రాజ్యాంగాన్ని అమలు చేసిన ఘనత మోడీదే

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
జిన్నా రాజ్యాంగాన్ని రద్దు చేసి అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలు చేసిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీదేనని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, రాష్ట్ర బి జెపి అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. బిజెపి మనసా వాచా అంబేద్కర్ ఆలోచనలకి, రాజ్యాంగానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో గణతంత్ర దినోత్స వ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి జాతీయ పతాకా న్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ లక్ష్మణ్, పొంగులేటి సుధాకర్ రెడ్డి, మర్రి శశిధర్ రెడ్డి, రామ చందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ రాజ్యాంగం పుస్తకాన్ని పట్టుకుని అవమానిస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీకి రాజ్యాంగ స్ఫూర్తి అర్థం కాదని, రాజ్యాంగాన్ని కాలరాసి ఎమర్జెన్సీ పెట్టింది ఇందిరాగాంధీ అని కిషన్ రెడ్డి ఆరోపించారు. ఈ రోజు నుండి ప్రతి ఇంటికి, ప్రతి బస్తీకి వెళి అంబేద్కర్, రాజ్యాంగం గొప్పదనాన్ని వివరించాలని అన్నారు. మన దేశం మదర్ ఆఫ్ డెమోక్రసీ అన్న కిషన్‌రెడ్డి బిజెపి మనసా వాచా అంబేద్కర్ ఆలోచనలకి, రాజ్యాంగానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. నరేంద్ర మోడీ సర్కారు ఏ ప్రభుత్వాన్నీ కూల్చలేదని అన్నారు.



# సర్పంచ్ ఎన్నికలు డౌటే

- ఏప్రిల్ లేదా మేలో నిర్వహణ
- బీసీ రిజర్వేషన్ల పెంపుపై సందిగ్ధత
- గ్రామసభలతో ఊళ్లలో పరిస్థితులు తారుమారు
- మార్చి 31 వరకూ 4 పథకాల అమలు
- ఆ తర్వాతే ఎన్నికలకు వెళ్లే యోచన

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలపై తీవ్ర ఉత్కంఠ కొనసాగుతున్నది. ఇప్పట్లో ఎన్నికలు జరిగే పరిస్థితులు కనిపించడం లేదు. ఆదివారం నాడు నాలుగు పథకాలు ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం మార్చి 31లోపు అమలు చేస్తామని తేల్చిచెప్పింది. ఈ నేపథ్యంలో పథకాల అమలు పూర్తయ్యేవంత వరకూ ఎన్నికలు జరిగే అవకాశం లేదని తెలుస్తోంది. మరోవైపు ఇటీవల జరిగిన గ్రామసభల్లో పథకాల కోసం లక్షల సంఖ్యలో అప్లికేషన్లు వచ్చాయి. తమకు పథకాలు అందడం లేదని పలుచోట్ల ప్రజలు పెద్ద ఎత్తున గొడవలు చేశారు. స్థానికంగా పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఈ నేపథ్యంలో స్థానిక ఎన్నికలను పథకాల అమలు అనంరతం నిర్వహించే యోచనలో సర్కారు ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే దాదాపు ఏడాదిగా గ్రామ పంచాయతీల్లో స్పెషల్ ఆఫీసర్ల పాలన కొనసాగుతున్నది. ఏడు నెలల క్రితమే ఎంపీపీ, జెడ్పీ చైర్మన్ల పదవీకాలం పూర్తికావడంతో ఆ పనులు సైతం స్పెషల్ ఆఫీసర్ల పర్యవేక్షణలోనే ఉన్నాయి.

**బీసీ రిజర్వేషన్లపై సందిగ్ధత**
స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ప్రస్తుతం గ్రామీణ స్థానిక సంస్థల్లో బీసీలకు 22 శాతం రిజర్వేషన్లు అమల్లో ఉంది. అయితే ఇచ్చిన హామీ మేరకు 42 శాతానికి పెంచితే రిజర్వేషన్లు 50 శాతానికి మించుతాయి. రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదన్న సుప్రీంకోర్టు తీర్పు దానికి అడ్డుగా మారుతుంది. జనాభా మేరకు రిజర్వేషన్లు కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం బీసీ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. కులగణనను కూడా కంప్లీట్ చేసింది. ఆయా లెక్కల ప్రకారం బీసీల రిజర్వేషన్ల శాతాన్ని ఖరారు చేస్తూ బీసీ కమిషన్ తుది నిర్ణయం తీసుకోవాలి. అనంతరం రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు పంపిస్తే దానికి అనుగుణంగా ఈసీ నోటిఫికేషన్ జారీచేస్తుంది. అనంతరం 21 రోజుల్లో ఎన్నికల ప్రక్రియను కంప్లీట్ చేయాలి. దీనికి తోడు గత బీఆర్ఎస్ సర్కార్ .. అమల్లోకి తెచ్చిన పంచాయతీ రాజ్ చట్టం 2018 అమలుపై సందిగ్ధం నెలకొంది. ఈ చట్టంలో ఏమైనా మార్పులు చేస్తే జనాభా ప్రాతిపదికన ఎస్సీ, ఎస్టీ, బీసీ జనరల్ సామాజిక వర్గాలకు రిజర్వేషన్లు కేటాయించే అవకాశముందని తెలుస్తోంది. ఇదంతా ఇప్పట్లో జరిగేలా కనిపించడం లేదు. దీంతో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడొస్తుందా అని ఎంతో ఆతృతగా వెయిట్ చేస్తున్న ఆశావహుల ప్రయత్నాలపై నీళ్లు చల్లినట్లయింది. గత 8నెలలుగా ప్రజల మధ్య ఉండి.. స్థానిక ఎన్నికల్లో పోటీచేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్న వీరికి నిరాశే మిగిల్చినట్లు అవుతుంది. ఒకవేళ ఇవన్ని మార్చిలోపు కంప్లీట్ చేసిన ఆ తరువాత టెన్త్, ఇంటర్, డిగ్రీ, ఎంట్రెన్స్ పరీక్షలు జరుగుతాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో టీచర్లు విధులు నిర్వహించాల్సి ఉంటుంది కాబట్టి ఏప్రిల్‌నెలాఖరున లేదా మే మొదటి వారంలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభించే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.

# పేదలకు పథకాలు ఇవ్వాలన్నదే మా తపన



- కోట్లు ఖర్చు పెట్టి.. కూలిపోయే కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించిన కేసీఆర్
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
గత పదేళ్లలో పేదలకు ఇళ్లు సైతం నిర్మించి ఇవ్వ లేదంటూ కేసీఆర్ ప్రభుత్వంపై సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. ఆదివారం ముదిగొండ మండలం ఖానాపురంలో 107 మందికి ఇళ్లు, 32 మందికి రేషన్ కార్డులను ఆయన అందజేశారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. గణతంత్ర దినోత్సవం సందర్భంగా పేదల కోసం నాలుగు పథకాలు ప్రారంభించుకుంటున్నామన్నారు.
పేద వారికి పథకాలు అందజేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతోపాటు 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తుందని గుర్తు చేశారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగాలు సైతం భర్తీ చేస్తున్నామని సోదాహరణగా వివరించారు. రాజకీయాలకు అతీతంగా తెలంగాణను అభివృద్ధి చేసుకొందామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికగా సీఎం రేవంత్ రెడ్డి రూ. లక్ష 75 వేల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకు వచ్చారని తెలిపారు.
రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీని సైతం ప్రారంభించామన్నారు. జిల్లాలో నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్టు సైతం త్వరలోనే పూర్తికా నుందని చెప్పారు. కోట్లు ఖర్చు పెట్టి.. కూలిపోయే కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కేసీఆర్ నిర్మించారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. అయితే రేవంత్ రెడ్డి ఏడాది పాలనపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తిప్పికొట్టారు.
నాలుగేళ్లలో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని ఆయన స్పష్టం చేశారు. పేదవారికి న్యాయం చేసేదే నిజమైన ప్రభుత్వమని ఆయన పేర్కొన్నారు. నల్గొండ, ఖమ్మం జిల్లాలు వేర్వేరు కాదని.. అందుకు తనకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌ఛార్జ్‌గా తనను నియమించారని గుర్తు చేశారు. పార్టీలకు అతీతంగా పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు పథకాలు ఎలా అమలు చేశామో.. ప్రస్తుతం అలాగే అమలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. అయితే ఉపాది హామీ పథకాన్ని దేశంలో ప్రవేశపెట్టింది.. కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గుర్తు చేశారు.



## విభేదాలను వీడి ఏకం కావాలన్నదే కమిటీ లక్ష్యం

- పటాన్ చెరు కాంగ్రెస్ లో కలిసి పని చేసేలా చూస్తాం
- పార్టీ నేతలు, కార్యకర్తల అభిప్రాయాలను సేకరిస్తున్నాం
- పూర్తిస్థాయి విచారణ తర్వాత నివేదిక అందిస్తాం
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, టిపిసిసి ఉపాధ్యక్షుడు వినోద్ రెడ్డి
- వర్గ విభేదాలపై పిసిసి కమిటీ విచారణ షురూ..

**పటాన్ చెరు,విశాలభారతి**
విభేదాలను వీడి నాయకులంతా ఏకం కావాలన్నదే టీపీసీసీ నియమించిన కమిటీ లక్ష్యమని కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, టిపిసిసి ఉపాధ్యక్షులు వినోద్ రెడ్డి స్పష్టం చేశారు. పటాన్ చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న వర్గ విభేదాలు, పటాన్ చెరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణుల దాడి సంఘటనపై విచారణ కోసం టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నియమించిన కమిటీ విచారణ ప్రారంభించింది. ఇందులో భాగంగా ఆదివారం కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, టిపిసిసి ఉపాధ్యక్షులు వినోద్ రెడ్డి ఆదివారం కాంగ్రెస్ నాయకులతో సమావేశమయ్యారు. అమీన్ పూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డితో కలిసి క
కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, నీలం మధు, పార్టీ ముఖ్య నాయకులతో కమిటీ సభ్యులు కలిశారు. ఘటనపై కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో మాట్లాడి వారి అభిప్రాయాలను, వివరాలను సేకరించారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, టిపిసిసి ఉపాధ్యక్షులు వినోద్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు క్యాంపు కార్యాలయం ఘటనపై వివరాలు సేకరించినందుకు పటాన్‌చెరుకు వచ్చినట్టు తెలిపారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్‌లో నెలకొన్న విభేదాలను సద్దుమణిగేలా చూస్తామని వారు స్పష్టం చేశారు. విచారణలో భాగంగా పటాన్ చెరు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ మండల, మున్సిపాలిటీ, డివిజన్ అధ్యక్షులతో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులను కలిసి వారి అభిప్రాయాలను సేకరించినట్లు చెప్పారు. జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ, టిపిసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్ తో పాటు పార్టీ ముఖ్య నాయకులందరినీ కలిసి ఈ సంఘటనపై వారి సలహాలు, సూచనలు, అభిప్రాయాలను సేకరించనున్నట్టు వెల్లడించారు. సేకరించిన అభిప్రాయాలను నివేదిక రూపంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేస్తామని అన్నారు. విభేదాలను విడి అందరూ కలిసి మెలిసి పార్టీ బలోపతానికి కృషి చేసేలా, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకునేలా నాయకులందరినీ ఏకం చేస్తామన్నారు.



## వాసవీ క్లబ్ ఆద్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**మణుగూరు, విశాలభారతి:** పట్టణంలోని వాసవీ సురక్ష బస్టాండ్ వద్ద మణుగూరు వాసవీ క్లబ్, వాసవీ వనితా వైభవం ఆద్వర్యంలో ఆదివారం ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. వాసవీ క్లబ్ అధ్యక్షుడు మిట్టపల్లి శ్యామ్ జెండా ఆవిష్కరించారు. జాతీయ గీతాలను ఆలపించి రాజ్యాంగ అమలుకు దార్శనికులు చేసిన కృషిని, దాని ద్వారా పొందిన హక్కులను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా సుమారు 100 మంది నిరుపేదలకు, మున్సిపాలిటీ సిబ్బందికి చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వాసవీ సురక్ష బస్టాండ్ వద్ద జరిగే కార్యక్రమాలకు పుర ప్రజలు హాజరై వాసవీ క్లబ్ సేవలను గౌరవించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు వర్తక సంఘం అధ్యక్షులు దోసపాటి నాగేశ్వరరావు, వాసవీ వనితా వైభవం అధ్యక్షురాలు బొగ్గవరపు అంజలి, కంకటాల సాయి, జోన్ ఛైర్మన్ దోసపాటీ స్వర్ణ, ఐపీసీ బండారు నరసింహారావు, వనమా రామకృష్ణ, క్లబ్ జిల్లా పీ ఆర్ ఓ కడివెండి విశ్వనాధ గుప్తా, జిల్లా జాయింట్ సెక్రటరీ చిట్టూరి శేషు బాబు, జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు చిత్తలూరి ఉమ, చిత్తలూరి రమేష్, దింటకుర్తి బ్రహ్మయ్య, కేసా రాజేంద్ర ప్రసాద్, సుగ్గల భాను, వెచ్చా చంద్ర శేఖర్, సంకా శ్రీనివాసరావు, రాధా శ్యామ్ గుప్తా, దోసపాటీ ధర్మారావు, మురహరీ, మోహన్ రావు, స్వప్న, గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ నిర్బంధ పాలన.. బిఆర్ఎస్ నాయకులు అరెస్ట్

**- పాలకీడు పోలీస్ స్టేషన్ ముందు నిరసన తెలుపుతున్న నాయకులు**

**పాలకీడు, విశాలభారతి:** నేరేడుచర్ల మున్సిపాలిటీ మున్సిపల్ కమిషనర్ తాగి విధులు నిర్వర్తిస్తూ, బిఆర్ఎస్ నాయకులపై దురుసుగా ప్రవర్తిస్తూ, దుర్భాషలాడుతూ, దౌర్జన్యం చేస్తున్న కమిషనర్ ను వెంటనే సస్పెండ్ చేసి, అరెస్టు చేయాలని శాంతి యుతంగా నేరేడుచర్ల మున్సిపల్ ఆఫీసు ముందు ఆమరణ నిరహార దీక్ష చేస్తున్న డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి ని, మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డిని, నేరేడుచర్ల బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్ ని, మరియు పలువురు బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేశారు. అదేవిధంగా బీఆర్ఎస్ నేరేడుచర్ల పట్టణ నాయకులను అక్రమంగా అరెస్టు చేసి బలవంతంగా పాలకీడు పోలీస్ స్టేషన్ కు తరలించారు.



## విద్యార్థులు క్రీడారంగంలో ప్రతిభను చాటాలి

**శాలిగౌరారం, విశాలభారతి:**
నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం జడ్పీహెచ్ ఎస్ ఆకారం స్కూల్ లోని విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిమ్మనగోటి బ్రదర్స్ క్రీడా కిట్లను గ్రామానికి చెందిన నోముల సుధీర్ జ్ఞాపకార్థంగా ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా నిమ్మనగోటి బ్రదర్స్ పరమేష్, వెంకట్ నాగార్జున, నరేష్ లు మాట్లాడుతూ గ్రామంలోని విద్యార్థులు జిల్లా ,రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే విధంగా విద్యార్థులు సాధన చేయాలని విద్యార్థులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా నిచ్చారు. విద్యార్థులు తమ యొక్క ప్రతిభను వెలికి తీసి ఉన్నత స్థానంలో రాణించాలని క్రీడలతోని శారీరక మానసిక ఉల్లాసం కలుగుతుంది అని అన్నారు. ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ , ఉపాధ్యాయులు,విద్యార్థులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## నేతాజీ గ్రౌండ్లో మొదటిసారిగా రెపరెపలాడిన జాతీయ జెండా

ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఆడిన వాకర్స్ టీమ్
మణుగూరు, విశాలభారతి: గత కొన్ని సంవత్సరాలుగా ఎటువంటి కార్యక్రమాలకు నోచుకోని (మణుగూరు ఏరియా స్టోర్ గ్రౌండ్) నేతాజీ సుభాష్ చంద్రబోస్ క్రీడా మైదానంలో వాకర్స్ టీమ్ ఆధ్వర్యంలో మొదటిసారిగా జాతీయ జెండా రెపరేపలాడింది. ముందుగా 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ గ్రౌండ్లో నేతాజీ వాకర్స్ టీమ్ మహాత్మా గాంధీ, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్, సుభాష్ చంద్రబోస్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నేతాజీ వాకర్స్ టీమ్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్ లెనిన్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం గ్రౌండ్లో ఉన్న యువకులకు,పిల్లలకు మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నేతాజీ వాకర్స్ టీం, ఏ అండ్ బి టీమ్ లుగా ఏర్పడి సరదాగా ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఆడారు. ఏ టీమ్ కెప్టెన్ గా జెంటిల్ మెన్ సతీష్, బి టీమ్ కెప్టెన్ గా హీరో హోండా భాస్కర్ రెడ్డి సారథ్యం వహించారు. ఈ రెండు టీమ్ లకు టాస్ వేయగా ఏ టీమ్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. మొదటగా జెంటిల్ మెన్ సతీష్ బి టీమ్ 12 ఓవర్లకు బ్యాటింగ్ చేసి 6 వికెట్ల నష్టానికి 75 పరుగులు చేసింది. తర్వాత 75 పరుగులను ఛేదించేందుకు బరిలోకి దిగిన భాస్కర్ రెడ్డి ఏ టీమ్ 12 ఓవర్లకు 7 వికెట్ల నష్టానికి 60 పరుగులకే ఆల్ అవుట్ అయింది. ఈ మ్యాచ్ లో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గా భద్రు కు దక్కించుకున్నాడు. ఆయనకు చిరు సత్కారం చేసి బహుమతి అందజేశారు. కార్యక్రమంలో సామా శ్రీనివాసరెడ్డి, తాళ్లపల్లి యాదగిరి గౌడ్, వడ్డాణం రమేష్, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, దొబ్బల శేషగిరిరావు, శ్యామల రామిరెడ్డి, శంకర్ రెడ్డి, దేశబోయిన తిరుపతిరావు, ప్రసాద్, కనుకు రమేష్, బొసెట్టి రవి, బాంబే వెంకటేశ్వరరావు, గోల్డ్ షాప్ శంకర్, కురిమెల్ల శ్రీనివాసరావు, వాగబోయిన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్ ఓయూలో సంబురాలు

- సినీ నటుడుగా, బాలకృష్ణ సేవాలు ఎనలేనివి
- తలారి శ్రీనివాసరావు

ఓయూ,విశాలభారతి:

సినీ నటుడు, హిందు పూర్ ఎమ్మెల్యే తెదేపా సీనియర్ నేత నందమూరి బాలకృష్ణ కు పద్మభూషణ్ అవార్డ్ ఇవ్వడం హర్షణీయమని తలారి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం ఉస్మానియా విశ్వవిద్యాలయం, ఆర్ట్స్ కళాశాల ఎదుట సీబీఎన్ ఫ్యాన్స్ అసోసియేషన్ ,స్కూల్ ఆఫ్ సీబీఎన్ ఆధ్వర్యంలో సంబురాలు జరుపుతున్నారు. అనంతరం స్వీట్స్ పంచుకున్నారు.ఓయూ పీహెచ్డీ విద్యార్థి చంద్రబాబు నాయుడు ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తలారి. శ్రీనివాసరావు మాట్లాడుతూ.నందమూరి బాలకృష్ణ తండ్రికి తగ్గ తనయుడు అని, ఇటు సినీ నటుడు గా ,అటు ప్రజాప్రతినిధి గా, రాణిస్తున్న బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి ద్వారా విశేష వైద్య సేవాలు అందిస్తున్న భోళా శంకరుడు అని పాత్ర ఏదైనా ఇట్టే ఒదిగిపోయే దానిలో జీవించి ప్రాణం పోసే గొప్ప నటుడు అన్నారు.కేంద్ర ఇదే స్ఫూర్తితో ఎన్టీఆర్ కు భారత రత్న ఇవ్వాలని కోరారు. బాలకృష్ణ కి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వినయ్ ,రాజు, రాము, అనిల్ ,రాణి ,పద్మ ,గోపి , వినోద్ అమ్ములు పాల్గొన్నారు


విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సోమవారం,
27.01.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




## మల్లాపూర్ డివిజన్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- 5వ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి

నాచారం,విశాలభారతి;

మన భారత దేశ 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మల్లాపూర్ క్రాస్ రోడ్స్,ఎలిఫెంట్ సర్కిల్ వద్ద ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మల్లాపూర్ డివిజన్ పరిధిలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, వివిధ కాలనీలల్లో,సంక్షేమ సంఘాలల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, నాయకులు, వివిధ కాలనీ మరియు సంక్షేమ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.







## రేవంత్ పాలనలో ఇంటింటా సంక్షేమ సంబరం

- కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీ అమల్లోకి
- ప్రజా పాలనతో తెలంగాణలో సంక్షేమ యుగం
- కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్

పటాన్ చెరు,విశాలభారతి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో తెలంగాణలో ప్రతి ఇంటా సంక్షేమ సంబరం జరుపుకుంటున్నారని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న నాలుగు సంక్షేమ పథకాలను పురస్కరించుకొని చిట్కుల్ గ్రామపంచాయతీ పరిధిలో లబ్ధిదారులతో కలిసి టపాకాయలు కాల్చి స్వీట్లు పంచి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో ప్రతి ఇంటికి సంక్షేమం ప్రతి గడప ముందు అభివృద్ధి జరుగుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడి ఇప్పటికే పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఆదివారం నుంచి మరొక నాలుగు పథకాలకు శ్రీకారం చుట్టడం సంతోషంగా ఉందన్నారు. రైతుకు పంట పెట్టుబడి సహాయం కింద రైతు భరోసా, భూమిలేని నిరుపేదలకు ఏటా రెండు విడతలుగా 12 వేల రూపాయలు అందించేలా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా రూ.ఐదు లక్షల ఆర్థిక సహాయం, నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారెంటీలను అందిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలకు లబ్ధి చేకూర్చేలా నాలుగు కొత్త సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి మండలికి తెలంగాణ ప్రజల పక్షాన ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ ముదిరెడ్డి కోదండ రెడ్డి
- తక్కల్లపల్లిలో సంక్షేమ పథకాల ప్రారంభోత్సవ సభ

ఇబ్రహీంపట్నం,విశాలభారతి:

తెలంగాణ వ్యాప్తంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ ముదిరెడ్డి కోదండ రెడ్డి అన్నారు. ఆదివారం యాచారం మండలంలోని తక్కల్లపల్లిలో సంక్షేమ పథకాల ప్రారంభోత్సవ సభ మండల స్పెషల్ ఆఫీసర్ సంధ్యారాణి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోదండ రెడ్డి హాజరయ్యారు. అనంతరం అర్హులకు సంక్షేమ పథకాల ప్రోసిడింగ్ లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఎవరికి నష్టం కలగకుండా అందరికీ 6 గ్యారంటీల సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు లబ్ధి పొందిన వారు అన్ని విధాలుగా సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ముఖ్యంగా గ్రామాలలో వ్యవసాయ కూలీలు, రైతులు, నిరుపేదల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నారని అన్నారు. నిజమైన లబ్ధిదారులను గుర్తించి సంక్షేమ పథకాలు అందే విధంగా అధికారులు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి, తాసిల్దార్ అయ్యప్ప, మండల వ్యవసాయ అధికారి రవినాథ్, ఎంపీవో శ్రీలత, గ్రామ స్పెషల్ ఆఫీసర్ సుభాష్, ఆర్ఐలు, పంచాయతీ కార్యదర్శులు , ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మస్కు నరసింహా, అక్బర్ , మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి, గడ్డ మల్లాయ్య గూడ మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు మూడెడ్ల వెంకట్ రెడ్డి, పొలమోని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు



## ప్రతి ఒక్కరూ జాతీయ భావం కలిగి ఉండాలి

- కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్
- చిట్కుల్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు
- ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో జెండా ఎగురవేసిన నీలం మధు

పటాన్ చెరు,విశాలభారతి

ప్రతి ఒక్కరు జాతీయ భావాన్ని కలిగి ఉండాలని కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్ అన్నారు. పటాన్ చెరువు మండలం చిట్కుల్ గ్రామంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆవరణ, కుర్మ సంఘం, ఎస్సీ యువజన సంఘం, ముదిరాజ్ సంఘం, గవర్నమెంట్ హాస్పిటల్, అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద, రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాలలో నీలం మధు పాల్గొన్నారు. చిట్కుల్ లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో ఆయన జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. అనంతరం గ్రామపంచాయతీతో పాటు పలు సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ గణతంత్ర స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాజ్యాంగ సృష్టికర్త అంబేద్కర్ స్ఫూర్తితో దేశ ఐక్యతను చాటుతూ ప్రతీ ఒక్కరూ గణతంత్ర వేడుకలను జరుపుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని గౌరవిస్తూ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమాన్ని దగ్గర చేస్తూ తెలంగాణలో ప్రజా పాలన కొనసాగిస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ లను దశల వారీగా అమలు చేస్తున్నారని తెలిపారు. జనవరి 26 సందర్భంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల పథకాలని శ్రీకారం చుట్టారన్నారు. సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, యువజన సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, ప్రజలుపాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు

- అభివృద్ధికి చిరునామా పటాన్ చెరు
- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్
- అంగరంగ వైభవంగా సాంస్కృతిక కార్యక్రమాలు

పటాన్ చెరు,విశాలభారతి

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పటాన్ చెరు డివిజన్ పరిధిలో ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొన్నారు. జిహెచ్ఎంసి, మైత్రి మైదానం, ఎంపీడీవో, ఎమ్మార్వో, ముదిరాజ్ భవన్, పేద ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మినీ ఇండియాగా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని తెలిపారు. వివిధ రాష్ట్రాల నుండి ఉపాధి కోసం వచ్చిన ప్రతి ఒక్కరిని కడుపులో పెట్టుకొని చూసుకుంటున్నామని తెలిపారు.. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లక్ష్యాలను సాధిస్తున్నామని తెలిపారు. అనంతరం డివిజన్ పరిధిలోని వివిధ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, మార్చ్ ఫాస్ట్ అందరినీ అలరించాయి. వివిధ అంశాల్లో విజేతలుగా నిలిచిన పాఠశాలలకు ప్రథమ బహుమతి 20 వేల రూపాయలు, ద్వితీయ బహుమతి 15 వేల రూపాయలు, తృతీయ బహుమతి 10 వేల రూపాయలు, పోటీలో పాల్గొన్న ప్రతి పాఠశాలకు 5000 రూపాయల చొప్పున 2 లక్షల 90 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో పటాన్ చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, మాజీ జెడ్పిటిసి జైపాల్, తహసిల్దార్ రంగారావు, ఎంపీడీవో యాదగిరి, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, ఎంఈఓ నాగేశ్వర్, సీఐ వినాయక్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ లాలు నాయక్, మాజీ కార్పొరేటర్ సపాన దేవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, నరసింహ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, అఫ్జల్, పట్టణ పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.



## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఏసిపి జైపాల్ రెడ్డి

సికింద్రాబాద్, విశాల భారతి:

మధుర నగర్ కాలనీ లో జరిగిన గణతంత్ర వేడుకలకు హాజరైన చిలకలగూడ డివిజన్ ఏసీపీ శ్రీ జైపాల్ రెడ్డి, కార్పొరేటర్ శ్యామల హేమ, గుర్రం పవన్ కుమార్ గౌడ్...



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

సికింద్రాబాద్,విశాలభారతి:


భారత 76వ గణతంత్రదినోత్సవం సందర్భంగా ఈరోజు నామాలగుండు చౌరస్తాలో తెదేపా సీతాఫలమండి డివిజన్ అధ్యక్షుడు జి వి క్రిష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెదేపా సికింద్రాబాద్ ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ విచ్చేసి జాతీయ జెండాని ఆవిష్కరించారు.అనంతరం వల్లారపు శ్రీనివాస్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రలలోని యువత ముందుకు రావాలని, అభివృద్ధి చెందుతున్న భారతదేశం యొక్క ఖ్యాతిని మరింత ఇనుమడింప చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమములో తెదేపా సీనియర్ నాయకులు పరిటాల విజయకుమార్, పిట్ల శంకర్ ముదిరాజ్, ప్రకాష్, చిరంజీవి రాజు, శేషిరేఖ, రాహుల్, నాయుడు, టైలర్ శ్రీను, అనీల్, నర్సింగరావు, బాబు, అలెగ్జాండర్, బండి మురళి క్రిష్ణ, చందర్ ముదిరాజ్, పుప్పాల విజయకుమార్, చంద్రమోహన్, నరటాజ్, రమేష్, హరితేజ, దీపు, లల్లూ, తదితరులు పాల్గొన్నారు

## సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రామేశ్వరం బండలో నాలుగు పథకాల ప్రారంభం

పటాన్ చెరు,విశాలభారతి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతోందని.. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు మండలం రామేశ్వరం మంద గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన గ్రామసభలో నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులలో అర్హులైన 218 లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమం ద్వారా దరఖాస్తులు స్వీకరించి.. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు చేయూతను అందిస్తున్నామని తెలిపారు. నిరుపేదల సొంతింటి కల సహకారం కోసం ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డిసిఓ శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవుజా, తహసిల్దార్ రంగారావు, తాజా మాజీ సర్పంచి అంతిరెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సోమవారం,
27.01.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## జెండా ఆవిష్కరించిన మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్



సైదాపూర్ విశాలభారతి: మండల కేంద్రంలో మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ దంత సుధాకర్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.





## పీర్జాదిగూడలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

- జాతీయపతాకాన్ని ఆవిష్కరించిన మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి.

మేడిపల్లి,విశాలభారతి: 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పీర్జాదిగూడ బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం యందు నిర్వహించిన వేడుకలలో ముఖ్య అతిథిగా మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నగర పరిధిలోని వివిధ కాలానీలలో నిర్వహించిన వేడుకలలో పాల్గొని ప్రజలందరికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం భారత దేశం అన్నారు. ప్రతి పౌరుడికి రాజ్యాంగం ద్వారా ప్రాథమిక హక్కులు కల్పించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. చిన్న రాష్ట్రాల ఏర్పాటు ద్వారా అభివృద్ధి ఫలాలు అందరికీ అందుతాయని చెప్పిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అని అన్నారు. నేడు ఆయన రూపొందించిన రాజ్యాంగం అమలులోకి వచ్చి 76 ఏళ్లు గడిచాయని అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో సుదీర్ఘ పోరాటం చేసి ప్రత్యేక తెలంగాణ సాధించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొల్తూరి మహేష్, ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి,ఏనుగుమనోరంజన్ రెడ్డి, జావీద్ ఖాన్, మహిళాఅధ్యక్షురాలు నిర్మల,యూత్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ఆంజనేయులు, బాలరాజు, నరసింహ,శ్రీనివాస్ రెడ్డి,బుల్లెట్ శంకర్,తదితరులు పాల్గొన్నారు.




## అభివృద్ధిలో దూసుకుపోతున్న తెలంగాణ

ఘట్కేసర్ ,విశాలభారతి: ఘటకేసర్ మండలం గణపురం గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ప్రారంభం ముఖ్య అతిధులుగా హాజరైన ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ,నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్తె లంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాల అమలులో దూసుకుపోతుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు,మాజీ ఎంపీ కే.కేశవరావు అన్నారు. ఆదివారం నాడు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసి ప్రవేశపెట్టిన రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల అమలు ప్రక్రియను మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ,మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, ఘట్కేసర్ మున్సిపాలిటీ ఛైర్మెన్ మల్లి పావని జంగయ్య యాదవ్,లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమంలో ముందు వరసలో ఉందని అన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కార్యకర్తలు చోరవ తీసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, ఘట్కేసర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిడ్ల ముత్యాల్ యాదవ్,ఘనపూర్ గ్రామం మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, కౌన్సిలర్లు ఘట్కేసర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



## 'తుర్కయంజాల్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు'

- 'జాతీయ జెండాను ఆవిష్కరించిన అధికారులు, నాయకులు'

తుర్కయంజాల్, విశాలభారతి: భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75ఏళ్లు పూర్తికావడం దేశ ప్రజలు గర్వించదగ్గ విషయమని అధికారులు, నాయకులు పేర్కొన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా జరిపారు. పలు చోట్ల జాతీయ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ ఆఫీసులో చైర్పర్సన్ అనురాధ రాంరెడ్డి, కమిషనర్ అమరేందర్‌రెడ్డి, ఎఫ్ఎస్‌సీఎస్‌లో టెస్కాబ్ వైస్ చైర్మన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య జెండాను ఎగరవేశారు. తొర్రూరులోని సహకార బ్యాంకు ఎదుట రైతుబంధు జిల్లా మాజీ చైర్మన్ వంగేటి లక్ష్మారెడ్డి జెండాను ఆవిష్కరించారు.

**'ఎన్ఎస్ఆర్ నగర్‌లో...'**

తుర్కయంజాల్ ఎన్ఎస్ఆర్‌నగర్‌లో గణతంత్ర దినోత్సవాన్ని జరిపారు. విజయదుర్గ పొదుపు సంఘం భవనం దగ్గర కౌన్సిలర్ మర్రి మాధవి మహేందర్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. సాయి టౌన్ షిప్ ఫేజ్ 1లో కౌన్సిలర్ రేవల్లె హరితాయాదగిరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భరతమాత విముక్తి కోసం త్యాగం చేసిన వారిని స్మరించుకోవడం మర్చిపోవద్దని సూచించారు. 75ఏళ్ల స్వతంత్ర భారతంలో దేశ నాయకత్వం అంతర్జాతీయ స్థాయికి ఎదగడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భద్రయ్య, ఆదిమూలం వెంకటాచారి, వట్నాల ధనుంజయగౌడ్, రాజుచారి, శ్యామల సురేష్, సాయి హోమ్స్ ఫేజ్ 1 అధ్యక్షుడు ఎన్.వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు దానయ్య, కొండల్, కోశాధికారి కె.నవీన్‌కుమార్, సుదర్శన్‌గౌడ్, ఎన్.సత్యనారాయణరెడ్డి, శశికాంత్‌రెడ్డి, ఎస్.సత్యనారాయణరెడ్డి, కె.యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## సృజన లక్ష్మీ కాలనీ సొసైటీ భవనం ప్రారంభం

- కాంగ్రెస్ నేత 'కాట' దంపతుల చేతుల మీదుగా ప్రారంభోత్సవం
- కాలనీ కమాన్ నిర్మాణానికి శంకుస్థాపన

పటాన్ చెరు,విశాలభారతి అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సృజన లక్ష్మీ కాలనీలో కౌన్సిలర్ లావణ్య ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కాలనీ సొసైటీ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై తన సతీమణి, కౌన్సిలర్ కాట సుధాతో కలిసి భవనాన్ని ప్రారంభించారు. అనంతరం కాలనీ కమాన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు లావణ్య, మున్నా, బీరంగూడ గుట్ట ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు మన్నె రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

**జాతీయ జెండాను ఆవిష్కరించిన కాట సుధా శ్రీనివాస్ గౌడ్..**

అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎన్ఆర్ఐ శ్రీనివాస్ నగర్ కాలనీ, బీరంగూడ గుట్ట కమాన్ వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, అమీన్ పూర్ 15వ వార్డ్ కౌన్సిలర్ కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొని జాతీయ జెండాలను ఆవిష్కరించారు.



## 'మహనీయుల ఆశయాల సాధనే ధ్యేయం'

- 'కమ్మగూడలో అంబేద్కర్, వివేకానంద విగ్రహాల ఆవిష్కరణ'
- 'ఆరు పథకాల అమలుతో పేదల జీవితాల్లో వెలుగులు'
- 'ప్రజాప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం పెరిగింది'
- 'ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి'

తుర్కయంజాల్, విశాలభారతి: భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, స్వామి వివేకానంద వంటి మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి కమ్మగూడ 22వ వార్డు సాగర్ మెయిన్‌రోడ్డుపై కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య ఆధ్వర్యంలో నెలకొల్పిన అంబేద్కర్, వివేకానంద విగ్రహాలను ఆదివారం ఆవిష్కరించారు. అలాగే ఆ ప్రాంగణానికి వివేకానంద చౌరస్తాగా నామకరణం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే దేశంలో పేదలకు సంక్షేమ పథకాలకు అందుతున్నాయన్నారు. యూత్ ఐకాన్ వివేకానందుడిని ఆరాధించడం అభినందనీయమన్నారు. అలాగే రాష్ట్రంలో రేవంత్ సర్కార్ ఇచ్చిన హామీల అమలులో భాగంగా ఆరు గ్యారంటీలను ప్రారంభించినట్లు తెలిపారు. గత బీఆర్ఎస్ సర్కార్ రాష్ట్రాన్ని దోపిడీ చేసిందని, పదేళ్లు అధికారంలో ఉన్నప్పటికీ రేషన్ కార్డులు ఇవ్వలేదని మండిపడ్డారు. అర్హులైన వారందరికీ తాము రేషన్ కార్డులు ఇస్తామని వెల్లడించారు. గ్రామ సభల ద్వారా కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు స్వీకరించామన్నారు. ప్రజల సమక్షంలోనే లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఉంటుందన్నారు. రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ మాసాబ్‌చెరువు కట్టపై మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మాసాబ్‌చెరువును, ఇబ్రహీంటపప్నం పెద్ద చెరువును పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. రెండు చెరువుల్లో బోటింగ్ సదుపాయం కోసం త్వరలోనే టూరిజం డిపార్ట్‌మెంట్‌ను సంప్రదిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి, మల్‌రెడ్డి యాదిరెడ్డి, అభిషేక్‌రెడ్డి, కౌన్సిల్ బీజేపీ ఫ్లోర్ లీడర్ కరాడి శ్రీలత అనిల్‌కుమార్, కౌన్సిలర్లు బొక్క రవీందర్‌రెడ్డి, కల్యాణ్‌నాయక్, కంబాలపల్లి ధన్‌రాజ్, బండారి బాలరాజు, సీనియర్ నాయకులు గుండ్లపల్లి ధన్‌రాజ్‌గౌడ్, కుంట గోపాల్‌రెడ్డి, కొంతం వెంకటరెడ్డి (జానీ), ప్రేమ్‌కుమార్, బీజేపీ నేత బచ్చిగళ్ల రమేష్, సీపీఎం నాయకులు డి.కిషన్, కె.అరుణ్‌కుమార్, వెంకటేశ్ యాదవ్, వెంకట్రావు, మోహన్‌నాయక్, రాగ్యానాయక్, జైభీం యూత్ అధ్యక్షుడు రవి, నల్లవెల్లి వెంకటేశ్, వేముల శంకర్, నారిమల్ల వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## 'మున్సిపల్ ప్రత్యేకాధికారిగా అడిషనల్ కలెక్టర్'



తుర్కయంజాల్, విశాలభారతి: రాష్ట్రంలోని పలు మున్సిపాలిటీల పాలకవర్గాల పదవీకాలం ఆదివారంతో ముగిసింది. దీంతో ఆయా మున్సిపాలిటీలకు ప్రత్యేకాధికారులను ప్రభుత్వం నియమించింది. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం, తుర్కయంజాల్, పెద్ద అంబర్‌పేట, ఆదిబట్ల మున్సిపాలిటీలకు రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్‌ను ప్రత్యేకాధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.



## రూ.3 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జీఎంఆర్

పటాన్ చెరు,విశాలభారతి శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో ప్రజల సౌకర్యార్థం శాశ్వత ప్రతిపాదికన ప్రభుత్వ భవనాలు నిర్వహిస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం సాయంత్రం అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని నవ్య రోడ్డులో ఒక కోటి 43 లక్షల రూపాయల అంచనా వ్యయంతో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్, కోటి రూపాయల అంచనా వ్యయంతో మున్సిపల్ కార్యాలయం, 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనాల నిర్మాణ పనులకు స్థానిక మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, అమీన్ పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, అమీన్ పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

**చర్చి అభివృద్ధికి 10 లక్షల రూపాయల భారీ విరాళం.**

రామచంద్రపురం డివిజన్ పరిధిలోని సెయింట్ ఆర్నాల్డ్స్ పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన సెయింట్ ఆర్నాల్డ్ చర్చిని ఎమ్మెల్యే కూడా మహిపాల్ రెడ్డి ఓ ప్రారంభించారు. ఈ సందర్భంగా చర్చి అభివృద్ధికి పది లక్షల రూపాయల సొంత నిధులను అందించారు. అన్ని మతాల సారాంశం ఒక్కటేనని.. ప్రతి ఒక్కరూ దైవచింతనను అలవాటు చేసుకోవాలని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అన్నారు. 20కి పైగా చర్చిలను సైతం సొంత నిధులతో నిర్మించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ పుష్ప నగేష్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, ఐలేష్, ప్రమోద్ గౌడ్, చర్చి సభ్యులు పాల్గొన్నారు.



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సోమవారం,
27.01.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




# శ్రీ పద్మ విభూషణ్ పురస్కారాలను పొందుతున్న వారందరికీ శుభాకాంక్షలు

- తెల్ల హరికృష్ణ

**కూకట్ పల్లి విశాలభారతి:**

తెలుగు రాష్ట్ర ప్రజలకు 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలలతో పాటు పద్మ శ్రీ పద్మ విభూషణ్ పురస్కారాలను పొందుతున్న తెలుగు వారందరికీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బీసీ సంక్షేమ సంఘం బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సంగర్భంగా బీసీ నాయకులు తెల్ల హరికృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటలకు కూకట్పల్లి వై జంక్షన్ లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లోని పలు బీసీ సంఘాల నాయకులతో కలసి సమావేశం ఏర్పాటు చేసారు.గత 50 సంవత్సరాలుగా రాజ్యసభ సభ్యులైన ఆర్ కృష్ణయ్య బడుగు బలహీన వర్గాలైన బీసీల కోసం తన జీవితాన్ని త్యాగం చేసి నిరంతరం బీసీల కోసం చేస్తున్న పోరాటాన్ని గ్రహించి వారికి కూడా పద్మ విభూషణ్ అవార్డును ఇచ్చి సత్కరించాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఓ బి సి వర్కింగ్ చైర్మన్ తూము వినయ్ కుమార్, తెలంగాణ బీసీ వికాస్ సమితి రాష్ట్ర అధ్యక్షులు బాశెట్టి నర్సింగరావు, శేర్లింగంపల్లి నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పుట్ట శివశంకర్, టి పి సి సి లేబర్ సెల్ స్టేట్ కోఆర్డినేటర్ సోషల్ మీడియ కూకట్ పల్లి నియోజకవర్గ ప్రెసిడెంట్ సప్పిడి భాస్కర్, ఆల్విన్ కాలనీ 124 డివిజన్ బీసీ సీనియర్ సీనియర్ నాయకులు పట్వారి శశిధర్, మరియు జిల్లా, నియోజకవర్గ, డివిజన్లా బీసీ నాయకులు తోట సత్యనారాయణ, దూలక్ నర్సింగ్, రాజు, కొట్టే వీరస్వామి, మహేష్, సురేష్ కుమార్, ఐ వెంకట నరసింహారావు, శ్రీకాంత్, పుట్ట సాయి, సిహెచ్ నరహరి, యాదగిరి తాడ్, అవినాష్, టింకు, శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొని కేంద్ర ప్రభుత్వాన్ని ఆర్ కృష్ణయ్యకు పద్మ విభూషణ్ అవార్డుని ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఉత్తమ టిపికే,రథచక్రా అవార్డు అందుకున్న ఆర్టీసీ కండక్టర్ డివి స్వామి.



**సైదాపూర్ విశాలభారతి:**

విధినిర్వాహణలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన హుజురాబాద్ డిపోకు చెందిన కండక్టర్ డివి స్వామి కి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ టిపికే,రథచక్ర అవార్డు ఆదివారం రీజినల్ మేనేజర్ రాజు చేతుల మీదుగా అవార్డు అందజేశారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ రవీంద్రనాథ్ సిబ్బంది, ఆర్టీసీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు పథకాలకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే

- ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం
- కప్ప పహాడ్ గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమం





**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**

ఇబ్రహీంపట్నం మండలంలోని కప్పపహాడ్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీలో భాగంగా నాలుగు పథకాలను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామని ,అందులో భాగంగానే నేడు ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేదలైన వారికీ ప్రభుత్వం అండగా ఉంటుందని,మొదటి ప్రాధాన్యతగా పేదవారికి ఈ పథకాలను పథకాలను అందిస్తామన్నారు. ప్రతిపక్షాలు ప్రజలలో ఆందోళనలను సృష్టిస్తున్నారని, ప్రజలు వారి మాటలు నమ్మిమోసాపోవొద్దని హితువు పలికారు. అవినీతికి తావులేకుండా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలను అందజేస్తామన్నారు. నాడు ప్రతిపక్షంలో ఉండి ప్రజలకోసం కోట్లట, నేడు అధికార పక్షంలో ఉండి ప్రజలకోసం సేవ చేస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రైతు భరోసా,రేషన్ కార్డు,ఇందిరమ్మ ఇల్లు,ఇందిరమ్మ రైతు భరోసా పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్, వైస్ చైర్మన్ కరుణాకర్ , డైరెక్టర్ బూడిద రాఘవేందర్ రెడ్డి , మాజీ జడ్పిటిసి మహిపాల్ , తదితరులు పాల్గొన్నారు.



# ప్రకాష్ నగర్ లో ఘనంగా ఘనతంత్ర దినోత్సవ వేడుకలు

**కూకట్ పల్లి,విశాలభారతి:**

కూకట్పల్లి నియోజకవర్గం ప్రకాష్ నగర్ లో చేగురి మహేందర్ ఆధ్వర్యంలో 76 ఘనతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు సీనియర్ కాంగ్రెస్ లీడర్ గొట్టిముకుల వెంకటేశ్వరరావు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యావత్ భారత దేశంలో దేశభక్తిని గుండెల్లో నింపుకొని జరుపుకునే పండుగ ఘనతంత్ర దినోత్సవం అని అన్నారు. ప్రపంచ దేశాల్లోనే మన రాజ్యాంగం బలమైనదని ఆలాంటి రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు భారత దేశానికి పండగ లాంటి రోజన్నారు.ఈ కార్యక్రమంలో వాసవి వెల్నెస్ క్లబ్ మెంబర్స్, ప్రకాష్ నగర్ బస్తివాసులు MLA కంటెస్టెడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంజీవ రావు, మేకల సుదర్శన్,, చేగురి మహేందర్, మేకల రమేష్ సతీష్ చేగురి నరేందర్, యాదగిరి ,బొట్టు రవి , పుర్ర దుర్గారాజ్, సంజీవ్ రావు తదితరులు పాల్గొన్నారు.



# భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో లిటిల్ ఫ్లవర్ విద్యార్థులు

**ఓయూ,విశాలభారతి:**

లిటిల్ ఫ్లవర్ విద్యాసంస్థ,టెంపుల్ అల్వాల్, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ (BSG) విద్యార్థులు ఆదివారం జరిగిన గణతంత్ర దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ లోని పెరేడ్ గ్రౌండ్ లో కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గవర్నర్ జిష్ణుదేవవర్మ, సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వ చిప్ సెక్రటరి శాంతి కుమారి ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ (BSG) లో పాల్గొన్న లిటిల్ ఫ్లవర్ విద్యార్థులను ఉద్దేశించి లిటిల్ ఫ్లవర్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కే. సదానంద్ విద్యార్థులు విద్యతో పాటు దేశభక్తి, సేవా రంగాలలో పాల్గొనడం గర్వకారణమని పేర్కొన్నారు. లిటిల్ ఫ్లవర్ విద్యాసంస్థల ప్రిన్సిపాల్ కే. జ్యోతి సదానంద్ ,డైరెక్టర్ సాహితి సదానంద్, ప్రధానోపాధ్యాయురాలు లక్కి శామ్యూల్ ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.



# కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం

- పాల్గొన్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**పెద్ద అంబర్ పేట్,విశాలభారతి:**

హయత్ నగర్ డివిజన్లోని వసంత్ నగర్ సంక్షేమ సంఘం వారు వారి సొంత నిధులతో నూతనంగా నిర్మించుకున్న కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ వాసులు అందరూ కలిసికట్టుగా ఉంటూ కమ్యూనిటీ హాల్ నిర్మించుకోవడం అలా అభినందించవలసిన విషయమని, హయత్ నగర్ డివిజన్ నగర శివారులో ఉండడం వల్ల డివిజన్లో మౌలిక వస్తువుల కొరత ఉందని, GHMC లో నిధులు లేనప్పటికీ తన శ్రేయ శక్తుల ప్రయత్నించి వసంత్ నగర్ పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి కాలనీలో దాదాపు పూర్తిస్థాయిలో భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సహాయ సహకారాలతో కూడా డివిజన్లో కొన్ని అభివృద్ధి పనులు కూడా చేపట్టడం జరుగుతుందని వారు తెలిపారు. రాబోవు కాలంలో కూడా వసంత్ నగర్ కాలనీ అభివృద్ధికి ఎల్లవేళలా వారి సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ , కాలనీ అధ్యక్షులు ఎల్లయ్య ,సంక్షేమ సంఘం సభ్యులు అశోక్ , చంద్రశేఖర్ , ధనుంజయ , శ్రీనివాస్, జంగారెడ్డి , అయ్యప్ప రెడ్డి , వెంకటేశ్వర్లు , శ్రీనివాస్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచంలోనే భారత రాజ్యాంగానికి ప్రత్యేక గుర్తింపు

- అమరుల త్యాగఫలమే దేశానికి స్వాతంత్ర్యం
- పంతంగి వీరస్వామి గౌడ్

**సూర్యాపేట, విశాల భారతి**

బ్రిటిష్ వలసవాదుల పాలన నుండి దేశాన్ని విముక్తి చేయడం కోసం జరిగిన స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొని తమ ప్రాణాలను తృణప్రాయంగా పెట్టి అమరులైన అమరవీరుల త్యాగ ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. దేశ స్వాతంత్రం కోసం గాంధీజీ, భగత్ సింగ్, సుభాష్ చంద్ర బోస్ వంటి ఎంతోమంది త్యాగదనులు పోరాడారని కొనియాడారు. దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశం తో పాటు యావత్ ప్రపంచం గర్వించే విధంగా 1950 జనవరి 26న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందని గుర్తు చేశారు. భారత రాజ్యాంగం వల్లనే దేశంలో ప్రస్తుతం చట్టాలు నడుస్తున్నాయని చెప్పుకొచ్చారు. భారతదేశం ఉన్నంత కాలం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని పంతంగి వీరస్వామి గౌడ్ కొనియాడారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ జిల్లా గౌరవ సలహాదారులు దేవత్ కిషన్ నాయక్, రియల్ ఎస్టేట్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.కె బాబా సీనియర్ రియల్ ఎస్టేట్ వ్యాపారీ బాబుమియ జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి పాల సైదులు, జిల్లా కార్యదర్శి మండాది గోవర్ధన్ గౌడ్, అయితే గాని మల్లయ్య గౌడ్ పట్టణ ఉపాధ్యక్షులు ఖమ్మం పాటి అంజయ్య గౌడ్, ఆకుల మారయ్య గౌడ్ బానోత్ జానీ నాయక్, ఆకుల మారయ్య, ఐతగాని మల్లయ్య, పట్టేటి కిరణ్, రమేష్ పాల్వాయి వెంకన్న, తన్నీరు వాసు, మండల్ రెడ్డి వెంకట్ రెడ్డి రేసు నాగయ్య గౌడ్ కోడి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# సమరయోధుల త్యాగ ఫలం నేటి మన గణతంత్ర దినోత్సవం

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్ ,విశాలభారతి:**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఉప్పల్ మునిసిపల్ ఆఫీస్, మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ ,కాప్రా మున్సిపల్ ఆఫిస్ ,ఎస్ రావు డివిజన్ పరిధిలోని జై జవాన్ కాలనీ లోని గణతంత్ర దినోత్సవం వేడుకలతో పాల్గొని జండా అవిష్కరణ చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,ఈ కార్యక్రమం లో డీసీలు జగన్ , ఆంజనేయులు అధికారులు కార్పొరేట్లు ,గీత ప్రవీణ్ ముదిరాజ్, దేవేందర్ రెడ్డి, శిరీష సోమ శేఖర్ రెడ్డి , ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పావని రెడ్డి, అంజయ్య డివిజన్ ప్రెసిడెంట్స్, ప్రధాన కార్యదర్శి లు బిఆర్ ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గోన్నారు

# ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్న అలిగిరెడ్డి వెంకట రాజిరెడ్డి

**విశాలభారతి, భీమదేవరపల్లి**



హుజురాబాద్ రూరల్ విద్యుత్ సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ అలిగిరెడ్డి వెంకటరాజిరెడ్డికి ఉత్తమ సేవా పురస్కారం దక్కింది. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కరీంనగర్ లో టిజి ఎన్ పిడిసిఎల్ సూపరింటెంట్ ఇంజనీర్ రమేష్ బాబు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. హుజురాబాద్ రూరల్ సెక్షన్ లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అందించిన సేవలకు గాను ఈ పురస్కారం దక్కింది. వెంకట రాజిరెడ్డికి ఉత్తమ సేవ పురస్కారం రావడం పట్ల భీమదేవరపల్లి మండల రెడ్డి సంఘం హర్షం వ్యక్తం చేసింది. స్వగ్రామం ముల్కనూర్ లోని బంధుమిత్రులు, తోటి ఉద్యోగ సహచరులు ఆయనను అభినందించారు.



# పిడమర్తి వెంకన్న ప్రాణ త్యాగం గొప్పది

- ఎం.డేవిడ్ సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి

**సూర్యాపేట, విశాల భారతి**

పిడమర్తి వెంకన్న పీడిత, తాడిత ప్రజల పక్షాన పోరాడుతూ అమరత్వం చెందాడని ఆయన పోరాట స్ఫూర్తితో నేటి యువత ప్రజా ఉద్యమాల్లోకి రావాలని సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం. డేవిడ్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ సూర్యాపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ పిడమర్తి వెంకన్న 33వ వర్ధంతి సందర్భంగా చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రం నందు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎం_ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం.డేవిడ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ ఇస్తాలపురం గ్రామంలో పాలేరు జీవితాన్ని వదులుకొని అసమానతలు లేని వ్యవస్థ కోసం, సమ సమాజం కావాలని కొడకండ్ల ప్రాంతానికి పార్టీ పూర్తి కాలపు కార్యకర్తగా వెళ్లి దళ కమాండర్ స్థాయిలో ఎదిగడని అన్నారు. జీతగాళ్ల సమస్యలపై, సారా వ్యతిరేక పోరాటాలు, భూస్వామ్య వ్యతిరేక పోరాటాలకు నాయకత్వం వహించాడని కొనియాడారు. కొండా మురళి విప్లవ ఉద్యమంపై నియంతృత్వ, పోలీస్ నిర్బంధ ఖండను కొనసాగించాడు. దీనిని ఎదుర్కొనే సందర్భంలోనే పిడమర్తి వెంకన్న అమరత్వం చెందాడని గుర్తు చేశారు. అమరవీరుల త్యాగాలను, పిడమర్తి ఎంకన్న ప్రాణత్యాగాన్ని గుర్తుంచుకొని పోరాటాలలో యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య,ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి, ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి అల్గుబెల్లి వెంకట్ రెడ్డి,ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి దేషొజు మదు, ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా నాయకులు కోట మధుసూదన్ రెడ్డి, వీర్యా నాయక్,పి వై ఎల్ రాష్ట్ర నాయకులు బండి రవి,బొనగిరి గిరిబాబు, పి వై ఎల్ నాయకులు దండి ప్రవీణ్,అరుణోదయ జిల్లా ఉపాధ్యక్షులు బోల్లె వెంకన్న, బోల్క పవన్, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సోమవారం,
27.01.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





## నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకలు

**ఇల్లందకుంట, విశాల భారతి**

ఆదివారం ఇల్లందకుంట మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. స్కూల్ పిల్లలకు పుస్తకాలు పేన్నులు స్వీట్లు పంపిణీ చేయడం జరుగింది. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామా ధ్యక్ష కార్యదర్శులు సంఘ సభ్యులు హాజరై విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు విజయ గిరి మహేష్, మండల ప్రధాన కార్యదర్శి జంపాల రితేష్, గౌరవ అధ్యక్షులు మురహరి రాజు, ఉపాధ్యక్షులు మాజీ మండల యువసేన అధ్యక్షులు మురహరి అనిల్, మురహరి రమేష్,మురహరి రాజయ్య, కురిమిండ్ల చిరంజీవి, మురహరి అర్జున్, ప్రచార కార్యదర్శి విజయగిరి ప్రశాంత్, మురహరి కిషన్, విజయగిరి శివ క్రిష్ణ , మురహరి శ్రావణ్, పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.



## జిల్లా ఉత్తమ అంగన్వాడి టీచర్ గా రజిత

**విశాలభారతి, భీమదేవరపల్లి**

మండలంలోని ముల్కనూర్ అంగన్వాడి ఆరవ సెంటర్ అంగన్వాడి టీచర్ చుంచు రజిత జిల్లా ఉత్తమ అంగన్వాడి టీచరుగా ఎంపికయ్యారు. హనుమకొండ పరేడ్ గ్రౌండ్ లో జరిగిన రిపబ్లిక్ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, సిపి అంబర్ కిషోర్ ఝా చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. రజితకు ఉత్తమ అంగన్వాడి టీచర్ గా రావడం పట్ల తోటి అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్, సిడిపిఓ అభినందనలు తెలియజేశారు.

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

- జాతీయ జెండాను ఎగురవేసిన అధికారులు, ఉపాధ్యాయులు
- వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- ఘనంగా గణతంత్ర వేడుకలు







**ఆమనగల్లు, విశాల భారతి :**

భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. ఆయా మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు, తదితర నాయకులు జాతీయ జెండాలను ఎగురవేశారు. మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసిన అనంతరం జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు వ్యక్తులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా, ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా నడుచుకోవాలన్నారు. దేశ స్వాతంత్ర్య సాధనకు ప్రాణాలర్పించిన నేతలకు ఘనంగా నివాళులర్పించారు.

**ఆకట్టుకున్న విద్యార్థుల విన్యాసాలు, వస్త్రధారణ:** రిపబ్లిక్ డేను పురస్కరించుకొని పట్టణంలో ఆదివారం వివిధ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన విన్యాసాలు, వస్త్రాధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జెండా వందనం సందర్భంగా పట్టణంలోని ప్రధాన రహదారిపై విద్యార్థులు వివిధ వేషధారణలతో విన్యాసాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను చేతబూని భక్తి గీతాలు ఆలపిస్తూ ప్రదర్శన నిర్వహించారు. వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ప్రజల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం

- ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రునాయక్
- ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు పంపిణి

**నరసింహుల పేట, విశాలభారతి:**

76వగణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం 4 సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది ఇందిరమ్మ ఆత్మీయ భరోసా. రైతు భరోసా. ఇందిరమ్మ ఇల్లు. కొత్త రేషన్ కార్డులు. వంటి నాలుగు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టి అర్హులైన పేదవారిని గుర్తించి పంపిణీ చేయడం జరిగింది. నరసింహూల పేట మండలంలోని వంతడుపుల గ్రామ పంచాయతీని పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించారు. ఆదివారం ఆ గ్రామంలో గ్రామ సభ నిర్వహించి ఈ పథకాలలో ఎంపికైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్. రామచంద్రునాయక్, చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు ఆర్డీవో గణేష్, తాసిల్దార్ నాగరాజు, మండల్ స్పెషల్ ఆఫీసర్ ప్రేమ్ కుమార్, ఎంపీ ఓ యాకయ్య, ఎంపీడీవో మాధవి, ఏ ఓ వినయ్ కుమార్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జనుకూల రమేష్, కాంగ్రెస్ బ్లాక్ పార్టీ అధ్యక్షులు రాజశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి, దస్రు నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు వెంకన్న, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉత్తమ పురస్కారాలు అందుకున్న మండల ఆణిముత్యాలు

- తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ కు ఉత్తమ సేవా పురస్కారం
- మండలానికి చెందిన మరో నలుగురికి ఉత్తమ సేవా పురస్కారాలు

**విశాలభారతి, భీమదేవరపల్లి**

మండలంలోని ముల్కనూర్ గ్రామానికి చెందిన వివిధ రంగాలలో రాణిస్తున్న ఉద్యోగస్తులు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆయా శాఖలలో ఉత్తమ పురస్కారాలు అందుకొని రాణిస్తున్నారు. మండల తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, వంగర పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కూన యాదగిరి, అంగన్వాడీ టీచర్ చుంచు రజిత హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, సిపి అంబర్ కిషోర్ ఝా చేతుల మీదుగా అవార్డు అందుకోగా, కరీంనగర్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా చైల్డ్ వెల్ఫేర్ విభాగం నుండి మాడుగుల రమేష్, విద్యుత్ సూపరిండెంట్ ఇంజనీర్ రమేష్ బాబు చేతుల మీదుగా అలిగి రెడ్డి వెంకటరాజిరెడ్డి ఉత్తమ పురస్కారాలు అందుకున్నారు. గ్రామానికి చెందిన నలుగురికి ఒకేసారి వివిధ రంగాలలో ఉత్తమ పురస్కారాలు రావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



## ప్రజాపాలన ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి

**కోదాడ, విశాలభారతి:**

76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం 4 సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది అందులో భాగంగా మునగాల మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు వంటి నాలుగు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టి అర్హులైన పేదవారిని గుర్తించి పంపిణీ చేయడం జరిగింది. మండలంలోని తాడ్వాయి పంచాయతీని పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించారు. ఆదివారం ఆ గ్రామంలో గ్రామ సభ నిర్వహించి ఈ పథకాలలో ఎంపికైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి మాట్లాడుతూ ఈ ప్రక్రియ నిరంతరం సాగుతుందని దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరిని పరిశీలించి మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ గ్రామ సభలో మండల ప్రత్యేక అధికారి శిరీష, ఎమ్మార్వో ఆంజనేయులు ఎంపీడీవో రమేష్ దిల్ దనియాల్, జిల్లా, మండల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గద్దర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ముత్యాల సునీల్ కుమార్

**బాల్కొండ, విశాల భారతి**



భీమ్‌గల్ మండలం గోన్ గొప్పుల గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రపంచ కళాకారుడు, కవి, రచయిత, ప్రజాయుద్ధ నౌక గద్దర్ విగ్రహాన్ని ఆదివారం బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గద్దర్ తోలి విగ్రహాన్ని బాల్కొండ నియోజకవర్గం గోన్ గోప్పులలో ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని అన్నారు.అంబేద్కర్ భావజాలన్ని పనికిపుచ్చుకొని తన జీవిత కాలం హక్కుల కోసం పోరాడిన నాయకుడు గద్దర్ అని, తన ఆట పాటలతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి లూదిన గద్దర్ తెలంగాణ ఏర్పాటులో కీలకపాత్ర పోషించారని తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గద్దర్ తెలంగాణ రాష్ట్రానికి చేసిన విశిష్ట సేవలను గుర్తించి సినీ రంగంలో గద్దర్ అవార్డులను ఏర్పాటుచేసి గౌరవించిందని అన్నారు. అంతే కాకుండా ట్యాంక్ బండ్,హుస్సేన్ సాగర్ పరిసరాల్లో గద్దర్ విగ్రహాన్ని ఏర్పాటుచేసి గౌరవించాలని ప్రభుత్వం భావిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నూతనకల్, విశాలభారతి:**

మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సునీత, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాసరావు, మండల పోలీస్ స్టేషన్ లో ఎస్సై మహేంద్రనాథ్, పిఎసిఎస్ కార్యాలయంలో పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి ఆశ్రిత, పశు వైద్యశాలలో పశు వైద్యాధికారి రవికుమార్, వెలుగు కార్యాలయంలో ఏపీఎం రమణాకర్, మండల విద్యాధికారి కార్యాలయంలో విద్యాధికారి రాములు నాయక్, విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ ఏఈ ప్రణయ్ కుమార్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు





## అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన సునీల్ కుమార్

**బాల్కొండ, విశాల భారతి**

పదేళ్ళ తర్వాత తెలంగాణ రాష్ట్రానికి నిజమైన స్వాతంత్ర్యం లభించిందని బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. ఆదివారం భీమ్‌గల్ మండలం సికింద్రాపూర్ పెద్దమ్మకాడి తాండా గ్రామంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనల మేరకు రాజ్యాంగం ప్రకారం తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన నడుస్తుందని, పదేళ్ళ తర్వాత తెలంగాణ రాష్ట్రానికి నిజమైన స్వాతంత్ర్యం లభించిందన్నారు. సకలజనుల హితాన్ని కోరుతూ తెలంగాణలో ప్రగతి పథం వైపు ప్రజల ఆకాంక్షల మేరకు ప్రజా ప్రభుత్వం నడుస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రైతు మహా ధర్నాను జయప్రదం చేయండి

- బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య

**నూతనకల్, విశాలభారతి:**

నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే రైతు మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్ని గ్రామాల నుండి పెద్ద ఎత్తున రైతులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తరలి రావాలని అన్నారు.అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు,ఇండ్లు,రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఉన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయి గౌడ్, గాడుదుల లింగరాజు యాదవ్, మొగుళ్ళ వెంకన్న,బత్తుల విద్యాసాగర్,మూరగుండ్ల సైదులు, పంతం యాకయ్య, సురేందర్, వీరు యాదవ్, విజయ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు పంపిణీ

**వాజేడు, విశాలభారతి:**

76వగణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం 4 సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు కొత్త రేషన్ కార్డులు వంటి నాలుగు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టి అర్హులైన పేదవారిని గుర్తించి పంపిణీ చేశారు. వాజేడు మండలంలోని టేకులగూడెం పంచాయతీని పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించారు. ఆదివారం ఆ గ్రామంలో గ్రామ సభ నిర్వహించి ఈ పథకాలలో ఎంపికైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అధికారులు సొసైటీ అధ్యక్షులు ఎగిరి అంజయ్య చేతులు మీదుగా అందించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు అంజయ్య మాట్లాడుతూ ఈ ప్రక్రియ నిరంతరం సాగుతుందని దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరిని పరిశీలించి మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.



# జానపహాడ్ లో ప్రజాపాలన పథకాల ప్రారంభోత్సవం

**పాలకీడు, విశాలభారతి:**

మండల కేంద్రంలోని నాలుగు పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలులో పాలకీడు మండలం లో జానపహాడ్ గ్రామాన్ని, సాచురేటెడ్ విలేజ్ గా ఎంపిక చేశారు. తమ గ్రామాన్ని ఎంపిక చేసినందుకు జానపహాడ్ గ్రామ ప్రజలు రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖా మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఉత్తమ్ పద్మావతి దంపతుల చిత్ర పటానికి పాలాభిషేకం చేసి, కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు, మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మోతిలాల్, జితేందర్ రెడ్డి, సప్పిడి నాగిరెడ్డి ,ఉపేందర్, జ్యోతి,కూరపాటి శ్రీనివాస రావు, పేరూరి నాగయ్య,వెచ్చల శ్రీకాంత్, అంబటి శేషు, ఎస్ కే సైదులు, ఎస్ కే బాలసైదా, ఉబ్బే పల్లి మల్లేష్ పాల్గొన్నారు.

## కోదాడ డిఎస్పికి ప్రతిభ పురస్కారం

**కోదాడ, విశాలభారతి:**

పోలీసు విధుల నిర్వహణలో ప్రతిభ చూపిన పోలీసులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతిభా పురస్కారం అందజేశారు. కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి కి ప్రతిభ ప్రశంసా పత్రాన్ని జిల్లా కలక్టర్, ఎస్పి చేతుల మీదుగా అందజేశారు. వృత్తి పట్ల నిబద్ధతతో పని చేసిన ప్రతి ఒక్కరికి ప్రతిపా పురస్కారం అందజేయడం జరుగుతుందని తెలియజేశారు.



# అంగర వైభవంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**వాజేడు, విశాలభారతి:**

మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగర వైభోగంగా నిర్వహించారు. ములుగు జిల్లా వాజేడు మండలం కేంద్రంలోని మండల తాసిల్దార్ కార్యాలయంలో శ్రీనివాస్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో విజయ , వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ మహేందర్, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు, త్రివర్ణ పతాకం ఎగరవేసి గణతంత్ర శుభాకాంక్షలు ప్రజలకు తెలియజేశారు. పేరూర్ పోలీస్ స్టేషన్లో ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి గౌరవ వందనం చేసి త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. పేరూరు పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ నారాయణమూర్తికి 76వ గణతంత్ర దినోత్సవ ఉత్తమ ఎంప్లాయ్ అవార్డు వచ్చిన సందర్భంగా అభినందనలు తెలియజేశారు. అనంతరం పేరూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ ఈరోజు మన భారతదేశం లో బడుగు బలహీన వర్గాల ప్రజలు స్వేచ్ఛ సమానత్వంగా జీవిస్తున్నారంటే డాక్టర్ భీమ్ రావు బాబాసాహెబ్ అంబేద్కర్ నిర్మించి అందించిన భారత రాజ్యాంగం ద్వారానే అని గుర్తు చేశారు. కార్యక్రమంలో మండల తాసిల్దార్ శ్రీనివాసు, ఎంపీడీవో విజయ, పేరూరు ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్, మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, వాజేడు ఎస్సై రాజు కుమార్, మండల వైద్యశాఖ అధికారులు, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు, ఉపాధి



హామీ సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్ మరియు మండల ప్రజలు పాల్గొన్నారు.



# ఘనంగా 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**పినపాక, విశాలభారతి:**

గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పినపాక మండలంలోని అన్ని కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలో నందు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ అద్దంకి నరేష్ మండల కార్యాలయం నందు మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని అత్యున్నతంగా నిలిపిన ఘనత మన రాజ్యాంగానిదేనని ఇది భారతదేశ గణతంత్ర వ్యవస్థకు పునాది అని అన్నారు. అదే దేశమంతా ఆనందోత్సాహాలతో జరుపుకునే గణతంత్ర దినోత్సవమని స్వేచ్ఛ, ప్రజాస్వామ్య, సార్వభౌమ దేశం యొక్క ఆకాంక్షలు, ఆదర్శాలను పొందుపరిచిన రోజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల రాజకీయ నాయకులు, పంచాయితీ పెద్దలు, తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీ ఓ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో రామకృష్ణ, ఎంఈఓ నాగయ్య పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంస పత్రాలు అందజేత

**నూతనకల్, విశాలభారతి:**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న మండల వైద్యాధికారి ఆశ్రిత, సూపర్వైజర్ చిన్ని, ల్యాబ్ టెక్నీషియన్ ఉషారాణి లు వైద్యరంగంలో విశేష సేవలు అందించినందుకు గాను గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఎంహెచ్వో డాక్టర్ కోటచలం చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసాపత్రాలను ఆదివారం అందుకున్నారు



.ఈ సందర్భంగా వారికి ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఫార్మర్స్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**బాల్కొండ, విశాల భారతి**

భీమ్‌గల్ పట్టణ కేంద్రంలోని ఫార్మర్స్ యూత్ ఆధ్వర్యంలో మల్లెల క్రాంతి అధ్యక్షతన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఫార్మర్స్ యూత్ అధ్యక్షుడు మల్లెల క్రాంతి జాతీయ జండా ఎగుర వేశారు. రిపబ్లిక్ డేను పురస్కరించుకుని నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో మల్లెల క్రాంతి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు బుక్స్ పెన్ను నోట్ పాడ్ లను పంపిణీ చేసారు. నేటి పిల్లలే రేపటి భారత పౌరులని వాళ్లకి మంచి భవిష్యత్తు అన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, హరీష్, రమ, అభిలాష్, శివ, అఖిలేష్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేత

**నూతనకల్, విశాలభారతి:**

మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామానికి చెందిన,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నల్లెడ తిరుమల్ రెడ్డి సహకారంతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకు,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావడంతో పాటు, వారి ఉజ్వల భవిష్యత్తుకు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్, నాయకులు సజ్జన్ నాయక్, రవీందర్ నాయక్, మండల సేవాదళ్ అధ్యక్షులు నెల్లుట్ల మహేష్, అశోక్, ప్రశాంత్ రెడ్డి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# సేవల ద్వారానే సమాజంలో గుర్తింపు

**ఆమనగల్లు, విశాల భారతి :**

ప్రజలకు అందించిన సేవా కార్యక్రమాల ద్వారానే సమాజంలో గుర్తింపు లభిస్తుందని అరబిందో ఉన్నత పాఠశాల అకాడమిక్ అడ్వైజర్ సుధీర్ రెడ్డి అన్నారు. ఆదివారం పాఠశాల ఆవరణలో పదవి విరమణ పొందుతున్న 11వ వార్డు కౌన్సిలర్ బైక్ అని శ్రీశైలం యాదవ్ యామిని దంపతులకు చిరు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయము బృందంతో కలిసి కౌన్సిలర్ దంపతులను సన్మానించారు. ఈ సందర్భంగా అకాడమిక్ అడ్వైజర్ మాట్లాడుతూ ప్రజలకు అందించిన సేవా కార్యక్రమాల ద్వారానే, సమాజంలో గుర్తింపు వస్తుందని, ఆ గుర్తింపు ద్వారానే వచ్చే ఎన్నికల్లో గెలుపు సులభం అవుతుంది అన్నారు. అనంతరము పదవి విరమణ పొందుతున్న కౌన్సిలర్ శ్రీశైలం యాదవ్ యామిని మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని ఐదు సంవత్సరాలు పూర్తిగా వినియోగించుకున్నానని , పదవి కాలము సంతృప్తిని ఇచ్చిందని అన్నారు. సన్మానించిన వారిలో ఉపాధ్యాయ బృందము భాస్కర్, నరేష్, నజీర్, సునీత, శ్రీను, స్వప్న, రాధా,సౌమ్య,సౌజన్య, హైమావతి, కృష్ణ, లక్ష్మీప్రియాంక, లావణ్య, శారదా,లక్షిప్రియ, తేజ, శైలజ, లలిత, భార్గవి, శోభ, సింధు, ప్రేమలత, తదితరులు పాల్గొన్నారు.



# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో 76 వ గణతంత్ర దినోత్సవం వేడుకలు

**నేరేడుచర్ల, విశాలభారతి:**

మండలంలోని పద్మశాలి సంఘం అధ్యక్షుడు పిల్లల మర్రి పుల్లారావు అధ్యక్షతన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ వేడుకలలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు జాతీయ జెండా పతాక ఆవిష్కరణ చేసినారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు నక్క రమాదేవి, సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు ముసుం నరసింహ, చెరుకుపల్లి నరసింహ,మండల ఉపాధ్యక్షులు నక్క గిరి, మాజీ అధ్యక్షులు బాలేన సైదులు, కోశాధికారి, రెబ్బ రమేష్, నక్క శీను, కొంగర శీను, రావిరాల సురేష్, నక్క రాంబాబు, చిట్టిపోలు ఉపేందర్,ఎర్ర మాద సైదులు, కొండ బాలకృష్ణ, రవి పాల్గొన్నారు.



# మాట ఇస్తే నిలబెట్టుకునే ప్రభుత్వం కాంగ్రెస్

- ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే మందుల సామెల్

**నూతనకల్, విశాలభారతి:**

కాంగ్రెస్ ప్రభుత్వం అందించనున్న 4 ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం మండలంలోని బక్క హేమల తండా గ్రామ పంచాయతీలో ఆదివారం ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పథకాల మంజూరు కాపీలను ఎమ్మెల్యే సామెల్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలకు మేలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమని, పదేళ్లు చేయడం చేతకాక ఇప్పుడు ఒరగబెడతామని బీ ఆర్ ఎస్ నాయకులు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజల్లో విశ్వాసం కోల్పోయి, అసహనం తో వ్యవహరిస్తున్నారన్నారు. గత బీఆర్ ఎస్ ప్రభుత్వం సామాన్యుడి సంక్షేమ పథకాలు అందించలేకపోయిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుంటే చూసి ఓర్వలేక రాద్ధాంతం చేస్తుందన్నారు. ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, భూమి లేని నిరుపేదలకు ఆత్మీయ భరోసా, రైతులకు పెట్టుబడి సాయంగా రైతు భరోసా అందిస్తోందని తద్వారా ప్రతి పథకం సామాన్యులకు చేరువవుతుందని అన్నారు. కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి బాలు, తహసిల్దార్ శ్రీనివాస రావు, ఎంపీడీవో సునీత,వ్యవసాయ అధికారి మురళి బాబు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# పేదలకు అన్నదానం చేయడం మహాభాగ్యం

- అయిల్ల శంకరయ్య గౌడ్ సేవలు చిరస్మరణీయం
- ఎమ్మెల్యే

**ఆమనగల్లు, విశాల భారతి :**

పేదలకు అన్నదానం చేయడంలో ఎంతో ఆత్మ సంతృప్తి ఉంటుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలోని మైసిగండి గ్రామంలో ఆయిల్ల శంకరయ్య గౌడ్ వర్ధంతి సందర్భంగా టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్ లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని శంకరయ్య ఘాట్ వద్ద నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరు సహాయం చేయాలని పిలుపునిచ్చారు. ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతుల మిన్న అన్న సూక్తితో పది మందికి సహాయ పడాలని అన్నారు. అన్ని దానాలలో కెల్లా అన్నదానం ఎంతో గొప్పదని,ఆపదలో ఉన్న వారికి ముఖ్యంగా అన్నదానం చేయడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**మునుగోడు, విశాల భారతి**

కైరలి పాఠశాలలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు దేశ నాయకుల వేషధారణతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రిన్సిపల్ మోలీ జోసెఫ్ భారతదేశ రాజ్యాంగాన్ని రూపొందించారని వారి విశిష్టతను విద్యార్థులకు తెలియజేస్తూ పాఠశాలలో ఇలాంటి జాతీయ పండుగలు జరపడం వలన విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించగలం అని అన్నారు. గణతంత్ర దినోత్సవం కేవలం వేడుకలకు మాత్రమే కాదు మన రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలను గుర్తు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జోసెఫ్ నాగమణి అలివేలు శ్రీలత జయసుధ అంబిక స్వాతి విద్యార్థి




సుభాష్ చంద్ర పాత్ర ఆరేళ్ల అక్షయ శ్రీ విద్యార్థులు పాల్గొన్నారు

## దళపతి జన నాయగన్




తమిళ అగ్ర హీరో దళపతి విజయ్ నటిస్తున్న చివరి చిత్రం మీద అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. దళపతి 69 అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి 'జన నాయగన్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. హెచ్.వినోద్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కే నారాయణ నిర్మిస్తున్నారు.ఆదివారం రిపబ్లిక్ డే సందర్భంగా టైటిల్ ప్రకటనతో పాటు ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ఇందులో విజయ్ అభిమాన సమూహంతో సెల్ఫీ తీసుకుంటూ చిరునవ్వుతో కనిపిస్తున్నారు. రాజకీయ రంగప్రవేశం నేపథ్యంలో కెరీర్‌లో తనకు ఇదే చివరి చిత్రమని విజయ్ గతంలోనే ప్రకటించారు. దళపతి విజయ్ రాజకీయ సిద్ధాంతాలు, కార్యచరణను ఆవిష్కరించే కథాంశంతో ఈ చిత్రాన్ని తెరకెక్కించారని సమాచారం. త్వరలో విడుదల తేదీని ప్రకటించనున్నారు.



## డైలాగ్ హైలైట్

రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న 75వ చిత్రం 'మాస్ జాతర'. 'మనదే ఇదంతా' ఉపశీర్షిక. భాను భోగవరపు దర్శకుడు. సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మాతలు. ఆదివారం హీరో రవితేజ పుట్టిన రోజు సందర్భంగా గ్లింప్స్‌ను విడుదల చేశారు. యాక్షన్ ఘట్టాలతో గ్లింప్స్ ఆద్యంతం ఆకట్టుకుంది. 'మనదే ఇదంతా..' అంటూ రవితేజ చెప్పిన డైలాగ్ హైలైట్‌గా నిలిచింది.భీమ్స్ సిసిరోలియో నేపథ్య సంగీతం, రవితేజ ఎనర్జిటిక్ పర్‌ఫార్మెన్స్‌తో గ్లింప్స్ సినిమాపై అంచనాలు పెంచేలా ఉంది. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో విడుదల చేయబోతున్నారు. శ్రీలీల కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: విధు అయ్యన్న, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, నిర్మాణ సంస్థలు: సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, దర్శకత్వం: భాను భోగవరపు.

## గ్లామర్ పాత్రలకు భిన్నంగా ఉంటుంది



ప్రస్తుతం హరిహరవీరమల్లు, రాజా సాబ్ వంటి భారీ చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది బెంగళూరు సుందరి నిధి అగర్వాల్. గతకొంతకాలంగా నాయికగా రేసులో వెనకబడ్డానని, ఈ రెండు సినిమాలు తన కెరీర్‌ను పూర్తిగా మార్చేస్తాయని నమ్మకం వ్యక్తం చేసింది నిధి అగర్వాల్. 'రాజాసాబ్' చిత్రంలో తన పాత్ర ఎవరూ ఊహించని విధంగా ఉంటుందని పేర్కొంది. ఆమె మాట్లాడుతూ 'కెరీర్ ఆరంభం నుంచి గ్లామర్ పాత్రలే ఎక్కువగా చేయడంతో..అదే తరహా క్యారెక్టర్స్‌ను ప్రేక్షకులు ఆశిస్తారు. అయితే 'రాజాసాబ్' చిత్రంతో ప్రేక్షకులు ఆ అభిప్రాయాన్ని మార్చుకుంటారు. ఈ సినిమాలో నా పాత్ర గ్లామర్ పాత్రలకు పూర్తి భిన్నంగా ఉంటుంది. నా ఇమేజ్‌ను మార్చే చిత్రమిది. అయితే పాత్ర గురించి ఎలాంటి వివరాలను ఇప్పడే వెల్లడించడం ఇష్టం లేదు' అని చెప్పింది. మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న 'రాజా సాబ్' చిత్రం ఈ వేసవిలో ప్రేక్షకుల ముందుకురానుంది.



## రష్మిక లైఫ్ క్లారిటీ

సినిమా అన్నది ఓ మాయా ప్రపంచం. ఖరీదైన జీవితం..రంగుల ప్రపంచం మనిషినే మార్చేస్తుంది. సినిమా రంగంలో ఎంతో బ్యాలెన్స్ చేయాల్సి ఉంటుంది. ఆ బ్యాలెన్సింగ్ అదుపు తప్పితే పరిస్థితి ఎలా ఉంటుంది? అనడానికి ఎన్నో ఉదాహరణలున్నాయి. ఇండస్ట్రీ ఎంత వేగంగా ఆకాశానికి ఎత్తగలతో? అంతకు మించిన వేగంతో పాతాళానికి తొక్కేయగలదు. క్రమశిక్షణ అన్నది మాత్రమే ఎక్కడైనా పైకి తీసుకు రాగలదు. ఇండస్ట్రీలో అది ఎక్కువగా ఉంటే? జీవితం అంత గొప్పగానూ సాగుతుంది. ఇదే విషయాన్ని మెగాస్టార్ చిరంజీవి నవతరాన్ని ఉద్దేశించి చెబుతుంటారు. ఈ విషయాన్ని నేషనల్ క్రష్ రష్మిక మందన్న కూడా బాగానే వంట పట్టించు కుంది. ఇండస్ట్రీలో స్టార్ డమ్.. ప్రజాదారణ..డబ్బు ఏదీ శాశ్వతం కాదని అంటోంది. ప్రొపెషనల్ గా ఎంత గొప్ప జీవితమైనా? వ్యక్తిగతంగా తానెంత సంతోషంగా ఉన్నానన్నదే ముఖ్యమంటోంది. కుటుంబానికి ఇప్పడు కావాల్సినంత సమయాన్ని కేటాయించకలేకపోయినా? కుటుంబాన్నే మర్చిపోయేంత బిజీగా ఉన్నా? డబ్బు చేతిలో ఉన్నా? కుటుంబ విలువలకు..మూలాలకు మాత్రం తానెప్పడు మొదటి ప్రాముఖ్య తనిస్తానని తెలిపింది. ప్రతీ నటీ, నటుడు వారి జీవితంలో ఏదో ఒక దశలో ప్రతికూల పరిస్థితులు...క్షీణత ఎదుర్కో వాల్సి ఉంటుందని...ఇప్పడెలా ఉన్నాం అన్నది ఎంత ముఖ్యమో! అదుపు తప్పితే ఎలా ఉంటాం? అన్నది కూడా ఆలోచించుకుని ముందుకు వెళ్లాలంటోంది. వాస్తవ జీవితంలో ఎల్లుప్పడు తోడు ఉండే వాళ్లను ఎప్పడూ మర్చిపోకూడదని కుటుంబం, స్నేహితులు, సన్నిహితులు వారంతా ప్రొఫెషనల్ లైఫ్ కంటే ముఖ్యమని అభిప్రాయపడింది. సినిమా అనేది తన జీవితంలోకి అనుకోకుండా వచ్చిందని... ఇప్పడా జీవితం బాగుందని తొలి జీవితాన్ని ఎలా మర్చిపోతానని తనని తానే ప్రశ్నించుకుంది. మొత్తానికి వృత్తి-వ్యక్తిగత జీవితంలో రష్మిక పక్కా క్లారిటీతో ఉందని తెలుస్తోంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.